మద్రాసు రేసులు
1945-46
డిశంబరు మీటింగు
15-12-45 శనివారము
22-12-45 శనివారము
పర్లాకిమిడి కప్
నైజామ్సు కప్

316620

ఆంధ్రపత్రిక.

అర్జున బ్రాండ్ శిలాజిత్
శ్వాసవాతము, [illegible] మానసికవ్యాధుల కన్నిటికీ [illegible] లేని చికిత్స. ఒక సలం ప్యాకెట్లలో అందంగా పాకింగు చేసు బడినది. 2 (2-28)
MITTRA & CO., Limited,
AMRITSAR, (Punjab).

The Andhra Patrika, Madras. | Regd. No. 1118. Vol 32. TUESDAY. 11th December, 1945. No. 210. వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao

"అందరూ ఏకీభవిస్తే భారతస్వాతంత్ర్యం లభించగలదు"

గాంధిజీ - వేవెల్ సమావేశం

వైస్రాయ్ కార్యవర్గనిర్మాణం విషయమై సంప్రతిస్తారట

కలకత్తా, డిసెంబర్ 10: మహాత్మాగాంధి ఇవ్వాళ సాయంత్రము 6-30 కు ప్రభుత్వభవనములో వైస్రాయ్ లార్డ్ వేవెలును కలుసుకుంటాడు.

భారత శాసనసభకు ఎన్నికలు జరిగిన తర్వాతవైస్రాయికార్యనిర్వాహకవర్గ నిర్మాణం విషయమై వీరు సంప్రతిస్తారనీ, ఈ సంప్రతింపులకు చాలా ప్రాధాన్యం ఉన్నదనీ లండను రాజకీయవర్గాలలో అనుకుంటున్నారు.

తనప్రభుత్వం ప్రజావిశ్వాసం పొందాలని వేవెల్ వాంఛ. అందుచేత కాంగ్రెస్ లీగు నాయకులు ప్రభుత్వంలో చేరేటట్లు ఆతడు ప్రయత్నిస్తాడు. ఈ సందర్భంలో బ్రిటిషుప్రభుత్వం వేవెల్‌కు చాలా స్వేచ్ఛ ఇచ్చింది.

వర్తమాన అంతర్జాతీయ స్థితిగతులే ఈ పరిస్థితి ఏర్పడడానికి కారణమని లేబర్ పార్టీకి చెందిన పార్లమెంటుసభ్యుడు ఒకడన్నాడు.

వచ్చేవారం మాస్కోలో జరుగనున్న విదేశాంగ మంత్రుల సమావేశంలో భారత, ఇండోనీషియా దేశాల సమస్యలు చర్చకు వస్తాయట.

వలసల విషయంలో రష్యా చెల్లడిస్తున్న అభిప్రాయాలు భారతదేశానికికూడా వర్తిస్తాయని బ్రిటిషు విదేశాంగ కార్యాలయంలో భావిస్తున్నారు.

ఈ సందర్భంలో భారతదేశంలో జాతీయప్రభుత్వం ఏర్పడితే తనకు చాలామంచిదని బ్రిటిషు విదేశాంగమంత్రి బెవిన్ అభిప్రాయం.

వైస్రాయిదంపతుల ఆగమనం

వైస్రాయి దంపతులు నిన్నమధ్యాహ్నం విమానంమీద కలకత్తా చేరారు. బారక్‌పూర్ విమానాశ్రయంలో బెంగాలుగవర్నర్ కేసీ, ఇతరఉద్యోగస్థులూ వారికి స్వాగతమిచ్చారు.

కేసీ భార్యతో సరోజినీనాయుడు సంభాషణ

శ్రీమతి సరోజినీనాయుడు నిన్నమధ్యాహ్నం 11 గంటలకు బెంగాల్ గవర్నర్ కేసీ భార్యను కలుసుకున్నది. ఇద్దరూ ఒకగంటసేపు గడిపారు. వీరిద్దరికీ కొంచెం స్నేహం ఉంది. ఇదివరకొకసారి కలుసుకున్నారు.

విడుదలయైన భా. జా. సైనికులు

ఉద్యోగము లిప్పించుటకు పంజాబు కాంగ్రెస్ కృషి

లాహోరు, డిసెంబరు 8: విడుదలయిన భా. జా. సైనికులకు తగిన ఉద్యోగాలు లిప్పించుటకు పంజాబు కాంగ్రెస్ కమిటీవారు కృషిచేయుచున్నారు. ఈ కార్యమునందు దేశభక్తిగల పంజాబీలు, కంసానీలవారు పంజాబు కాంగ్రెసుకు తోడ్పడవలెనని, తమ అవసరములను పంజాబు కాంగ్రెసు కమిటీకి గాని, భా. జా. సేవ డిఫెన్సుకమిటీకి గాని తెలియజేయవలెనని వారు విజ్ఞప్తి గావించుచున్నారు. విడుదలయైన భా. జా. సైనికులలో 100 కి 75 వంతులు పంజాబీలు వీరిని ప్రభుత్వమువారు నిష్పక్షపాతముగా పక్షపాతిత్వముతో చూచుచున్నారు. కనుక ప్రభుత్వమువారు వీరికి సహాయము చేయుగా. అదనాక తమ సేవనుండి సంతృప్తిపడినవారికి వారు పనులు కల్పించవలసి యుండును. కనుక విడుదలయైన ప్రతి జాతీయసైనికుడు తనపాట్టబోసుకొనునట్లును, దేశమునకు సర్వశక్తుల సేవ చేయునట్లును చూచుట దేశభక్తి కలవారందరి కర్తవ్యమైయున్నది' అని పంజాబు కాంగ్రెసు కమిటీ కార్యదర్శి ఒక ప్రకటనలో చెప్పుచున్నాడు. అ. ప్రె.

విడుదలైన ఆ. హిం. ఫౌజ్ సైనికులపై నిఘా

సంయుక్తరాష్ట్రపు పోలీసు అధికారులకు ఉత్తరువు

లక్నో, డిసెంబరు 9: నిర్బంధితులుగా నుండి విడుదలగుచున్న ఆ. హిం. ఫౌజు సైనికుల విషయమై కచ్చితమైన నిఘా ఉంచాలని సంయుక్తరాష్ట్రాలలోని జిల్లా పోలీసు అధికారులకు ఉత్తరువు. అందజేయబడి యున్నదని పయనీరు పత్రికలో ప్రకటితమైన వార్త తెలుపుచున్నది. విడుదలగు అట్టి భారత జాతీయ సైనికులు పూర్తి పట్టికలు త్వరలోనే పోలీసు అధికారులకు సప్లయి యగుననియు, జపాన్ ప్రభుత్వ సహాయంతో సుభాస్ బోస్ యేర్పరచిన భారత జాతీయసేన జపాన్ ప్రభుత్వపు పంచమదళముగా నుండెననియు యిపుడు జపాను భయముతో లగి నప్పటికీ ఆసైనికులు మరెప్పుడైనా ప్రమాదరోజులు తటస్థించే ట్టయితే అపుడు జపాన్ వంటి శత్రురాజ్యాల యేజెంట్లుగా యీ జాతీయసేన సైనికులు వ్యవహరిస్తూ ఉండవచ్చునని కారణమున వారిపై నిఘా ఉంచడం అవసరమని ఉత్తరువు తెలిపినది.

జనరలు! పేటన్‌కు ప్రమాదం

ఫ్రాంకుఫోర్టు, డిసెంబరు 9: అమెరికన్ 15 వ సేన సేనాధిపతి జనరలు పేటన్ ఒక మోటారుబండిలో ప్రయాణమైపోతూ ఉండగా వేరొక మిలిటరీ మోటారు బండితో ఢీకొని ప్రమాదం సంభవించినది. జనరల్ పేటనుకు తీవ్ర గాయాలు తగిలినవి. చెన్నుముకకు దెబ్బ తగిలినది. ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

బ్రిటిష్ సంకల్పంగురించి వేవెల్ ప్రచారం

'క్విట్ ఇండియా' నినాదంవల్ల సంకల్పం సిద్ధించదట!

కలకత్తా ఆంగ్లవాణిజ్యసంఘ వార్షిక సభలో వేవెల్ ప్రసంగం

ఇండోనీసియాలో భారతీయ సేన ప్రయోగ సమర్థన

కలకత్తా, డిసెంబరు 10: "భారతదేశ చరిత్రయందు అతి సంకటమగు ఈ సమయమున నాయకులందరు సద్భావమును చూపవలసిందని నేను హృదయపూర్వకముగ విజ్ఞప్తిచేయుచున్నాను. క్లిష్టమైన పరీక్షాసమయం. ఇప్పుడు ప్రమాదముల నివారించవలెనన్న స్థయిర్యము వివేకము అవసరం. ప్రత్యక్ష సంపర్కమువల్ల నేను ఏమైన సహాయముచేయ కలిగియున్న నేను అందుకు సర్వదాసిద్ధముగనున్నాను."

అని రాజప్రతినిధి లార్డ్ వేవెల్ నేడుదయం అసోసియేటెడ్ చేంబర్స్ ఆఫ్ కామర్స్ వార్షిక సభలో గావించిన ప్రసంగమున ప్రకటించెను.

"భారతదేశమునకు గొప్ప అవకాశములున్నవి. రాజకీయ స్వాతంత్ర్యం, పారిశ్రామిక, వ్యవసాయిక అభివృద్ధి, దారిద్ర్యం, నిరక్షరాస్యత, అనారోగ్యముల పరిష్కారమునందు అభివృద్ధి వీటివిషయమున ఇతరపూర్వ మెన్నడూ లేనట్టి అవ ఉన్నది."

"భారతీయులు తమరాజకీయస్వాతంత్ర్యమును పొందవలెనని, తమకిష్టమగు ప్రభుత్వమునుగాని- ప్రభుత్వములనుగాని ఏర్పాటుచేసుకొనవలెనని బ్రిటిష్ ప్రభుత్వము- ప్రజలు మనస్ఫూర్తిగా అభిలషించుచున్నారు కాని కొన్ని ఇబ్బందులు ఉన్నవి.

"ఇది మామూలు సమస్యగాదు. నినాదాలవల్ల పరిష్కారంగాదు. ఆలీబాబా ద్రవ్యగనిని తెరచిన 'సెసేమీ' వలె 'క్విట్ ఇండియా' పనిచేయలేదు. దౌర్జన్యంవల్లనూ పరిష్కారంకాదు. కాజాలదు. అల్లకల్లోలము, దౌర్జన్యములె భారతాభివృద్ధి వేగమును అడ్డవచ్చు. పరిష్కారముంకుగాను ఇక అంగీకారమునకు రావలసిన పక్షములు అనేకములున్నవి. భారతదేశములోని పెద్ద రాజకీయపక్షం కాంగ్రెస్, అల్పసంఖ్యాకవర్గాలు-వీటిలో ప్రబలమైనది ముఖ్యమైనది ముస్లింవర్గం; సంస్థానాధీశ్వరులు; బ్రిటిష్ ప్రభుత్వం; వీరందరూ ఒక అభిప్రాయానికి రావాలి.

"అందరిలక్ష్యమూ ఒకటే—భారత స్వాతంత్ర్యం, దేశక్షేమం. వివిధపక్షములమధ్య అంగీకారం కుదరడం అసాధ్యం అని నేను విశ్వసింపజాలను. అంతకష్టమనికూడా నేను తలంచను. అన్నిపక్షాలవారూ సద్భావంతో, సహనంతో, ప్రపంచజ్ఞానం కలిగియుంటే ఏదీ అసాధ్యంకాదు; కష్టంగాదు.

"అయినా ఇప్పుడు అందరూ విషాదఘటన అంచున ఉన్నారు. అలంచకము, దౌర్జన్యం ఈ పరిస్థితులవల్ల కలిగితే అది నిజంగా విషాదకరమే."

'మా అధికారానికి భంగంవాటిల్ల నంతవరకూ ప్రతిఘటన జరపం'

బ్రిటిష్‌వారి కొత్తవిధానం విషయమై ఇండోనీషియా నాయకుల హెచ్చరిక

బటేవియా, డిసెంబరు 9: ఇండోనీషియాలో పూర్తి పెత్తనం పొందేందుకు బ్రిటిషువారు ఆమలుచేయనున్న పైకచర్యలు, ఇండోనీషియా ప్రభుత్వాధికారానికి భంగం కలిగించకుండా ఉన్నంతవరకూ ఇండోనీషియా ప్రభుత్వం ఆ చర్యలను ప్రతిఘటించదు అని అమెరికా అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాశాడు.

ఇండోనీషియా నగరాలను బ్రిటిషువారు స్వాధీనం చేసుకుంటారనీ, ఆ తర్వాత ఆ నగరాలను డచ్చివారు కాపాడతారనీ తెలియవచ్చిన మీదట ఇక్కడ కలిగిన అభిప్రాయం ఇది. బ్రిటిషువారి విధానం విషయమై వినవచ్చినవార్త ఎవరికీ విస్మయం కలిగించలేదు.

బ్రిటిషువారు సైన్యాన్ని ఉపయోగించి, ఇండోనీషియా స్వాతంత్ర్యోద్యమానికి ప్రతికూలంగా డచ్చి ఆధిపత్యాన్ని నెలకొల్పు తలిచారని స్పష్టపడడంతోడనే ప్రధాని సుల్తాన్ షరీర్, ఆయన మంత్రివర్గం రాజీనామా ఇవ్వడం ద్వారా తమ అసమ్మతిని జెల్లడిస్తారని ఇండోనీషియా ప్రభుత్వ ప్రముఖ డొకాయన అన్నాడు.

బ్రిటిషువారిచర్యలు ప్రజల కలిగంగా కనిపిస్తాయో దాని మీదనే ఇండోనీషియా ప్రభుత్వ విధానం ఆధారపడి ఉంటుందనీ, ప్రజలు తమ మీదికి ఏదో రానున్నదని భయపడి, అతివాదులవలెనే ప్రవర్తిస్తారని తన అభిప్రాయ మైనట్లూ కూడా ఆయన అన్నాడు. బ్రిటిషు విధానం నేమ పూర్యకంగానే ఉంటూ వచ్చిందనీ, కాని ఈ మధ్య అతివాదులనూ, ప్రభుత్వాన్నీ వేరు చేయ తలుస్తున్నట్టు కనపడుతోందనీ ఆయన అన్నాడు.

మంత్రివర్గంలో మార్పులు

ఇది ఇట్లా ఉండగా ప్రధాని సుల్తాన్ షరీర్ మంత్రివర్గంలో తరుచుమార్పులు చేశాడు. సోషలిస్టుపార్టీ కాల్పకాంగ్ అనే ఆయన అనారోగ్య కారణంవల్ల ఆర్థిక మంత్రిత్వానికి రాజీనామానిచ్చాడు. ఆ మంత్రిత్వానికి సోరాస్మాన్ జోక్రాసోరి యోను నియమించడం జరిగింది. సోషలిస్టు వెల్ఫేర్ శాఖ మంత్రి అస్జిడార్మో జోక్రా సెనోరి తూర్పుజావాలో పలుకుబడి గలవాడు కావడం వల్లా, అక్కడ శాంతి భద్రతల కాపుదలకు ఆయన అక్కడ ఉండడం అవసరం కావడంవల్లా ఆయనను అక్కడికి పంపడానికీ, ఆ మంత్రిత్వాన్ని డాక్టర్ జోకార్సనోకు ఇవ్వడానికి నిశ్చయమయింది.

అధ్యక్షుడు సుకార్నో ఉపాధ్యక్షుడు హట్టా పశ్చిమ జావాలో పర్యటనానికి వెళ్ళారు.

సింగపూర్ నిర్గమయాలప్రకారం బ్రిటిషువారు కీలక ప్రదేశాలు ఆక్రమించుకోవడానికి రాకముందే తామే వాటిని పదిలపర్చుకొని బ్రిటిషువారు ఆ ప్రదేశాలలోకి వచ్చేవీలే లేకుండా చేద్దామని అతివాదులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇవ్వాళ్లట్లా రాయల్ విమానాలు బటేవియా, సెమరాంగ్, అంబరావాల చుట్టుపట్ల గస్తీ తిరిగాయి. ఫలితంగా ఆప్రాంతాలలో ఇండోనీషియన్లు మార్గావరోధాలు ఏర్పాటుచేసినట్లూ, ఇంకా చేస్తున్నట్లూ తెలిసింది.

సెమరాంగ్‌లో ఇండోనీషియను విమానాశ్రయంమీద దాడులు మానివేశారు. నగరంలో ప్రవేశించాలన్న ప్రయత్నం కూడా మానివేశారు.

ఇండోనీషియాలోని పిచ్చిలెఫ్టినెంట్ గవర్నర్ జనరల్ వాన్‌మూక్ కొద్దిరోజులలో హాలెండు వెడతాడని ఒకవార్త. ఈవార్త అబద్ధమని మరొకవార్త.

టెహరాన్‌లో సోవియట్ రష్యా పంచమాంగదళచర్యలు

అమెరికాలోని ఇరాన్‌రాయబారి ఆరోపణ

వాషింగ్టన్, డిసెంబరు 9: రష్యా సేనలు టెహరాన్ నగరాన్ని ఖాళీచేసి వెళ్లిపోయిన వన్నమాటే కాని, అక్కడ రష్యా ఏజెంట్లు ఒక విధమైన పంచమాంగదళాన్ని నిర్మిస్తున్నారనీ, ఈ వార్త నమ్మడానికి హేతువు లేకపోలేదనీ, శనివారం నాడు జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఇరాన్ రాయబారి హుస్సేను అలా ఇల్లడించాడు. జరుగనున్న విదేశాంగమంత్రి సమావేశంలో అమెరికాస్టేట్ కార్యదర్శి తన పలుకుబడి వినియోగించి ఇరానును ఒక దోవన పెట్టినట్లయితే బాగుండునని అలా అన్నాడు.

'సుపీరియర్ కౌన్సిల్' నియామకం

టెహరాన్, డిసెంబరు 9: పెర్షియా ప్రస్తుత వ్యవహారాలను నడపడానికిగాను పెర్షియాప్రభుత్వమువారు 6 సభ్యులు కల ఒక 'సుపీరియర్ కౌన్సిల్'ను నియమించారని అధికారరీత్యా ప్రకటింపబడినది. సభ్యులలో దాదాపు అందరూ ప్రధానులుగా పనిచేసినవారే. ఈ క్రింది వారు సభ్యులుగా నియమింపబడ్డారు:—

ప్రధాని ఇబ్రాహీం హకీమ్, పురాప్రధానులు, ఘవమ్ సుల్తానే, సాదిఘ్, మాన్సూర్; మాజీ పారిశ్రామిక మంత్రి ఘూరగోస్లూ.

ఆర్డబీల్ వద్ద ప్రభుత్వ చర్యలు

అజర్‌బైజన్ రష్యాలో సరిహద్దును సుమారు 20 మైళ్ల దూరాన ఉన్న ఆర్డబీల్‌లో 200మంది సాయుధపోలీసుభటులు స్థావరా లేర్పరచుకున్నారు. అప్పటి నుంచి ఆర్డబీల్‌కు అజర్‌బైజన్ విప్లవకారుల ఉద్యమము తిరిగి తల ఎత్తలేదు. 'డెమాక్రాట్' దళాలు దాడిచేసినట్లయితే ప్రతిఘటించటానికిగాను మెస్కిన్ పాకర్డ అడివిజాతివారు అనేకమంది పోగైనారని వార్త వచ్చినది.

రష్యా పన్నాగం?

'ఎవరిబడీసు'లో వ్యాసం

లండను, డిసెంబరు 9: "ఎవరిబడీస్" అనే వారపత్రికలో మాజీ పార్లమెంటు సభ్యుడైన (కన్సర్వేటివ్) కెప్టెన్ లాంసు హార్స్ట్ ఇలా వ్రాస్తున్నాడు- పెర్షియాను లాంగడీసి శాశ్వతంగా దేశంలో తమ ప్రాబల్యాన్ని స్థాపించుకోడానికిన్నీ, కొంతభాగాన్నీ తమ స్వంతభూమి చేసుకోడానికిన్నీ రష్యన్లు ప్రయత్నిస్తున్నారనే మాటలో అనుమానం లేదు.

భవిష్యత్ భద్రతకై తమదేశంచుట్టూ 'కోట' కట్టుకోవాలనే ఉద్దేశ్యంతోనే వీరిలా చేస్తు ఉండవచ్చును. కాని రష్యను పెర్షియాద్వారావచ్చి ఎవరు మట్టించడానికి అవకాశమున్నదో అర్థంకాకుండా ఉన్నది. అందుచేత వారిప్రస్తుత విధానం కేవలం సామ్రాజ్యాభిలాషవల్లనే కావచ్చును. అది ఎలా ఉన్నప్పటికిని పరిస్థితులు చాలా ప్రమాద గర్భితంగా ఉన్నవి.

రష్యన్లకు ఉపాంగంగా పనిచేస్తున్న ట్యూడేపార్టీకి (కమ్యునిస్టుపక్షము) పెర్షియా పార్లమెంటులో 7 గురు ప్రతినిధులున్నారు. (ట్యూడేపార్టీకి రష్యనుంచి డబ్బు వస్తుందనే సంగతి నా స్నేహితుడితో ట్యూడే పార్టీసభ్యు డొకడు చెప్పాడు. కాని దేశంలో తమకు ప్రాబల్యం వచ్చేదాకానే రష్యను వినియోగపరుచు

(2 వ పేజీ చూడుడు)

భారత పక్షముల మధ్య అంగీకారం కుదుర్చుటకు, భారతదేశం తన రాజ్యాంగ విధానాన్ని తయారుచేసుకోగలగడానికి, కేంద్రప్రభుత్వభారమును, బాధ్యతను ప్రధానపక్షములు వహించగలుగుటకు బ్రిటిషు ప్రత్వము, ఆ ప్రభుత్వ ఏజెంటైన తనూ కృషి చేయుట్టి ప్రయత్నిస్తామనీ, తోడ్పడుతామనీ చెప్పారు.

ప్రసంగంలో భారతజాతీయ సేన విచారణను ప్రస్తావించారు.

"జాతీయాభిప్రాయాలు ఏమియున్నప్పటికిన్నీ స్వాతంత్ర్యకాంక్షతన ఆత్మగౌరవాన్ని ఎక్కువగా పాటించేటటువంటికన్నీ తమచాగ్రాలనుఎటువంటికష్టకాలములోనయినా విశ్వసించే టటువంటి వారి కోర్కెలను మీరు మన్నించకపోయేట్లయితే జాతీయాభివృద్ధినిగురించి మీకు అభిప్రాయాలు సంకుచితములుఅనవలసిఉంది."

ప్రజాశ్రేయస్సూ ఐశ్వర్యమూ, ఆదేశపు రాజ్య నిర్వహణము - సివిల్ సర్వీసు- పోలీసు - సైన్యమొదలయిన గవర్నమెంటు సేవకులమీద ఆధారపడి ఉంటుంది. వీరు గవర్నమెంటుకు సేవకులు కానీ ఒక రాజకీయ పార్టీకి సేవకులు కారు. ఈ సేవకొంతైనా చేయకుండకన్నా భవిష్యద్భారత దేశానికి చేయగల అపకారము మరొకటిలేదు. వీరిని రాజకీయ పార్టీలలోకి ఎంతమాత్రమూ లాగకూడదు.

ప్రసంగం పూర్తిపాఠం

"హృదయపూర్వకముగ మీ రొసగిన స్వాగతమునకు, మమ్ము గుర్తించిచెప్పిన మంచిమాటలకు నాతరఫున, నా సహచారిణి తరఫున కృతజ్ఞత తెల్పుచున్నాను. భారతదేశమునకు శాశ్వతశ్రేయస్సహాయము చేయవలెనని మే ముభయులమునూ స్ఫూర్తిగ కాంక్షించుచున్నాము. చేయ

2 వ పేజీ చూడుడు

విదేశాంగమంత్రుల సమావేశం

ఆటంబాంబురహస్యంరష్యాకుతెలియజేస్తారా?

లండన్, డిసెంబరు 9: రష్యావిదేశాంగ కార్యదర్శియైన మొలోటోవ్, బ్రిటిష్ విదేశాంగమంత్రియైన బెవిన్, అమెరికా విదేశాంగ కార్యదర్శియైన బిర్నెస్‌గారు మాస్కోలో వచ్చేశనివారంనాడు సమావేశమౌతారు.

అమెరికా విదేశాంగ కార్యదర్శియగు బిర్నెస్ గారితోటి మేజరు జనరలు లెస్లీ గ్రోవ్సుగారుకూడా వస్తారు. వీరు అమెరికాలో ఆటంబాంబు తయారుచేసే మాన్‌హాటెన్ యంత్రాగారములకు అధిపతియైనవారు గనుక మాత్రమే గాక డాక్టర్ వాన్‌నోవరు బుష్‌గారుకూడా అమెరికానుంచి వస్తున్నారు. ఆటంబాంబు నిర్మాణమునకు సంబంధించిన శాస్త్రవేత్తలు వీరు.

ఆటంబాంబును అమెరికా ప్రభుత్వము తయారుచేస్తోంది. కాని, ఆటంశక్తిని గూర్చి (పరమాణుశక్తినిగూర్చి) పరిశోధనలు రష్యా మున్నగు యితరదేశాలవారు కూడా వేర్వేరుగా చేయుచున్నారు. ఈ పరమాణుశక్తినిగూర్చి ఏదేశములో ఎవరేమి పరిశోధనలు చేయబడెనో ఒకరికొకరు తెలియచేయవలెనని బ్రిటిషుమంత్రి బెవిన్ గారు అన్నారు. రష్యాకు ఆటంశక్తివిషయములో తెలిసిన విషయములను ముందుగా అమెరికా ఇంగ్లాండులకు చెల్లడించవలెననియు, అటుపిమ్మట ఆటంబాంబు తయారుచేసే విషయము రష్యాకు అమెరికావారు నివేదిస్తారనియు ఒకమరతు పద్ధతిని నిర్ణయించారు. కనుక, శనివారంనాడు ప్రారంభమయ్యే మూడురు విదేశాంగ మంత్రులసమావేశంలో రష్యా తనకు ఆటంశక్తి విషయంలో తెలిసిన అంశములను ముందుగా చెల్లడించవలసి ఉంటుంది బ్రిటిషువారు అమెరికావారు కలిసి నిర్ణయించిన యీ పరతుకు రష్యా ఏమిజవాబు చెప్పుతుందో ముందుగా యీ సమావేశంలో చూడవలసి ఉంటుంది.

(2 వ పేజీ చూడుడు)

ఎక్స్‌ట్రా ఫైన్ ఎలా సిగరెట్లను ప్రజలు అంతరంగకు విశేషముగా వాడుచుండుటవల్ల. ఇతర రకములు ఎలా సిగరెట్లకు బదులుగా సలామటి చేయబడుచున్నవి. అందువల్ల దానిని నివారించి, ఎలా సిగరెట్లను త్రాగు అక్షరలోలుని ప్రజలు వాటిని సులభముగా చూచుటలోతనే గుర్తించుటకుగాను, సిగరెటుపెటి రకము పేరు పెద్ద అక్షరములలో స్పష్టరంగులో వ్రాయబడియున్నది.
నెం. 1 బ, చిత్రములో త్రాగుమనిరి చూపబడినది.
నెం. 2 బ పాతపద్ధతి చూపబడినది. దానిని సాధారణ గమనించుము.
ఆని 50 ఎక్ పెట్టి పిన్నులలోగూడా కొనగలరు.
Growers' Advtg. Serv. (G T 300) Golden Tobacco Co. Bombay 24

గంటల పంచాంగం

పార్థివ సం॥ మార్గశిర శు॥ సప్తమి 1945 సం॥ డిశెం 11 మంగళవారం

మం॥ సూ॥ రా॥ 1-4 శత॥ రా॥ 12-23 వర్జ్యం ప॥ 8-17 మొ॥ 9-52 కు.

శు॥ అష్టమి డిశెం 12 బుధవారం

మం॥ అ॥ రా॥ 11-36 పూర్వా॥ రా॥ 12-4 వర్జ్యం ఉ॥ 7-1 మొ॥ 8-34 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ మార్గశిర శు॥ సప్తమి

మంగళవారము

వేవెలుప్రభువు చికిత్స

గతవారములో బెంగాలు గవర్నరుకు కాంగ్రెసు నాయకులకు జరిగిన సంభాషణలగురించి, గాంధిజీకి రాజప్రతినిధికి జరుగనున్న సంభాషణలగురించి శనివారమునాడు రాజప్రతినిధి భవనమునుండి ఒక ప్రకటన వెలువడినది. ఈ సంభాషణల స్వభావమునుగురించి విశేష ఊహాగానములు జరుపబడుచున్నవనియు పీటికి రాజకీయ ప్రాముఖ్యము ఏమీ లేదనియు, ప్రస్తుతము ఏ ఒక్క పక్షముతోనూ రాయబారములు జరుపు ఉద్దేశము లేదనియూ, రాయబారములనే వి ఎన్నికల అనంతరము గాని జరుగవనియూ వారివారి ఉద్దేశముల తెలిసికొనుటకు ప్రధానమైన రాజకీయపక్షముల నాయకులను కలసికొనుటకు రాజప్రతినిధి ఎప్పుడూ సిద్ధముగానే యున్నాడనియు ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది.

పత్రికలందు ప్రచురణమైన వార్తలనుబట్టిగాని, విమర్శలనుబట్టిగాని, కేసీ, కాంగ్రెసునాయకుల సంభాషణలకు ప్రభుత్వ ప్రకటన తలచినట్లుగా ప్రాముఖ్యత ఎవ్వరునూ ఇచ్చినట్లు వ్యక్తమవుటలేదు. మీరు మిక్కిలి ఈ సమావేశమువల్ల ఏమీ బరుగదనే ఎంచిరి. అంతే కాక, పార్లమెంటులో బ్రిటిషు ప్రభుత్వప్రకటన తమ విధానమును విస్పష్టముచేసిన పిమ్మట దానికి మించినఫలితము ఈ సంభాషణవల్ల రాబోవుచున్నదని ఎవరూ ఊహించియుండరు.

అందువల్ల ప్రభుత్వప్రకటన అనవసరమగుటయే గాక, అసందర్భము కూడ అని చెప్పవలసియున్నది.

అయితే ఒక కారణముండవచ్చును. ఇది ముస్లిమ్‌లీగు ప్రభృతులకు కించరాకుండుటకు గాని లేక, తాము, కలకత్తా అసోసియేషనుచాంబర్సుకు ఇవ్వబోవు ఉపన్యాసములోని భారత రాజకీయ వ్యాఖ్యానమువల్ల దేశములో ఆశాభంగము కలుగకుండుటకుగాని, ముందే ఈ ప్రకటన చేయుండవచ్చును. భారతస్వాతంత్ర్యసిద్ధిని గురించి బ్రిటిషు ప్రభుత్వ, ప్రజలహృదయతను సంసిద్ధతను, పొగడుట తప్ప అసలు సమస్యాపరిష్కార విషయమున వారి విధానము, దృక్పథము ఈ మాత్రము మారినదని నేడు రాజప్రతినిధి వేవెలుప్రభువు అనోసియేషనుచాంబర్సుసంఘమునకు పంపిన ఉపన్యాసము వ్యక్తపరచుటలేదు. గత సంవత్సరమిచ్చిన ఉపన్యాసమునకు నేటి సందర్భమునకు పెట్టి వ్యత్యాసము లేక పోవుటయే గాక అదేవిధమైన ధోరణిని వెలిబుచ్చుచున్నది.

"భారతదేశమును వదలిపొండ"ను రసాయనముగాని "సత్యాగ్రహ మాత్రలు" గాని ఎక్కువ ఉపకరించినవని నేను నమ్మను. మీరనుకొన్నంతగా మీరు వ్యాధిగ్రస్తులు కారు. మందులనేవి నకలి, మంచిగాలి, పొలములలో పని మీరు మేలు చేయగలవు." అని క్రిందటి సంవత్సరము ఈ సంఘమున కిచ్చిన ఉపన్యాసములో తెలియజేసి విశ్వాస "చికిత్స" కూడ అవసరమని, బ్రిటిషు సుహృద్భావమునందు విశ్వాసముంచవలెనని వేవెలు ప్రభువు కోరియుండెను. రోగనివారణకు వేవెలు తమవిధానము తెలివెనేగాని, దాని నమలుజరుపుటకు తగిన పరిస్థితులను ఆయన కల్పించలేదు. రాజకీయముగ దేశము నంతను దిగ్బంధనము చేసి మంచిగాలి తగులుటకు గాని విశ్వాస చికిత్స పనిచేయుటకుగాని అవకాశము లేకుండ చేసెను. ఆయన కోరినట్లే గతమును మరచి కాంగ్రెసు నాయకులు సిమ్లా సమావేశమునకు "విశ్వాసభావము" తోనే వెడలిరి. అయితే ఫలితమేమైనది. వైద్యునికే తన చికిత్సావిధానపటుత్వములో నమ్మకము లేకపోయినది. జాడ్యము ఎక్కువైపోయినది.

అందువల్ల దేశములో నేడు నిస్పృహవల్ల జనించిన ఆవేదన, కలవరము వేవెలు ప్రభువునకు, ప్రభుత్వమునకు భయావహముగ కనుపడవచ్చును. ఈ సంక్షోభము నిరంకుశ ప్రభుత్వ నిర్బంధవిధాన ఫలితమని రాజప్రతినిధి గమనించుట మంచిది. గత అయిదుసంవత్సరములుగా బిగపట్టి అణచిపెట్టియున్న జాతీయభావము ఉబికి వెల్లివిరిసి ప్రవహించుచున్నదని ఎరుగవలెను.

ఈ విషయమును గమనించి తగిన ఉపశమన క్రియను జరుపవలెను గాని "భారతదేశమును వదలిపొండని" నినాదముపల్ల పరిష్కారము సాధ్యముకాదని అది మంత్రముకాదని వ్యాఖ్యానించుట నిష్ప్రయోజనము. దౌర్జన్యమువల్ల అరాచకమువల్ల కార్యసాధ్యమును పొందవలెనని, కాంగ్రెసువారు గాని తదితరులుగాని అపేక్షించుటగాని, ప్రోత్సహించుటగాని లేదు. శ్రీ సర్దార్ వల్లభాయి పటేల్‌గారు కలకత్తాలో ఉపన్యసించుచూ తెలిపినట్లు, అజాద్ హింద్ ఫౌజ్ సైనికులను ప్రశంసించుటవల్లగాని, దాని నాయకుల విచారణలో వారి తరఫున వాదించుటవల్లగాని, కాంగ్రెసు తన దౌర్జన్యరాహిత్య సిద్ధాంతమును వదలినదని ఎంచకూడదు. ఆ సైన్యముయొక్క త్యాగ ధైర్యములనే వారు పొగడుచున్నది. అయితే ప్రభుత్వమువారు కూడ ఒక విషయమును గమనించవలసియున్నది. ప్రజాసముదాయ సహానభావమునకు కూడ పరిమితి ఉన్నదనియు, అది దాటినప్పుడు నాయకుల ప్రబోధములు కూడ పనిచేయవని చెప్పవలసియున్నది. దేశములో వివిధ రాజకీయపక్షములు ఏదో విధముగ ఒడంబడికకు రావలెనని తెలుపుచు ఆ పార్టీలలో బ్రిటిషు ప్రభుత్వమును కూడ ఒక పార్టీగ వేవెలు ప్రభువు వర్ణించెను. మిగిలిన అన్ని పార్టీలకన్న బ్రిటిషుప్రభుత్వమనే పార్టీ సంతృప్తిపడినగాని మిగతా అన్ని పక్షములు ఏకీభావమునకు వచ్చినప్పటికీ దానిని వీరు గుర్తించకపోవచ్చును.

ఎన్నికల అనంతరము, క్రొత్త రాజ్యాంగము అమలు జరిగే మధ్యకాలములో కేంద్రమున అన్ని ప్రధాన పక్షముల అంగీకారముతో కూడిన ప్రభుత్వము నేర్పరచెదమని వాగ్దానమిచ్చిరి. కాని అది బాధ్యతాయుతమైన ప్రభుత్వముగా నుండగలదని చెప్పియుండలేదు. యుద్ధము ముగిసినది కాబట్టి బాధ్యతారహితమైన ప్రస్తుత రాజప్రతినిధి కార్యపద్ధతి వంటిదికాక, బాధ్యతతో కూడిన ప్రభుత్వ మేర్పరచెదమని చెప్పియుండిన సహనమునకు, విశ్వాసమునకు, వేవెలుప్రభువు చేసిన విజ్ఞప్తికి తక్షణ ప్రభావము కను పడగలదు. బ్రిటిషు సుహృద్భావమును గురించి రాజప్రతినిధి, రాష్ట్ర గవర్నరులు పొగడుటతోను, విజ్ఞప్తులతోను, అధికారములేని పార్లమెంటరీ కమిటీ రాయబారములతోను, ప్రజలలో విశ్వాసము కలుగజాలదు. విజ్ఞప్తులతో బాటు, కార్యాచరణకూడ జరుగవలసియున్నది. అది లేనందువల్లనే నేడు పరిస్థితులు పరుషముగనున్నవి. బ్రిటనుతో సమానస్థితి ఏర్పడగలదను భావము బ్రిటిషు పరిపాలన భారతీయులలో పెంపొందించుటలేదు. జావాలో బ్రిటిషు చర్యలు దానికి దోహద మొసగుచున్నవి. భారత స్వాతంత్ర్య స్వపరిపాలనా సిద్ధికరణకు, అధికారము భారతీయుల వశపరచుటకు బ్రిటిషు ప్రభుత్వము ఏ విధానమును అనుసరించినప్పటికి భారతదేశమును ముందు సమానదేశముగా అన్ని వ్యవహారములందు పరిగణించవలసియున్నది. అది లేనంతకాలము, బ్రిటను భవిష్యత్ వాగ్దానము లెన్ని చేసినను ప్రయోజనము లేదు.

కాంగ్రెసు కార్యవర్గ సభ

నేటిసమావేశ వివరాలు

కలకత్తా, డిశెంబరు 10: కాంగ్రెసు వర్కింగ్‌కమిటివారి నాల్గోరోజు సమావేశము కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అజాద్ యింట్లో ఈరోజు ఉదయము తొమ్మిది గంటలకు ఆరంభము అయింది.

ఆచార్య కృపలానికి జ్వరముగా ఉన్నందువల్ల హాజరుకాలేదు. ఈరోజు మధ్యాహ్నమువరకున్నూ గాంధీజీ మౌనవ్రతములో ఉంటారు కనుక సమావేశానికి హాజరుకాలేదు.

నిన్నటి సమావేశం

కలకత్తా, డిశెంబరు 9: ఈరోజు సాయంత్రము సమావేశములో కిరణశంకర రాయియున్నూ బీహారు రాష్ట్రీయ కాంగ్రెసు కమిటి కార్యదర్శి సత్యనారాయణ సిన్హాయున్నూ రాష్ట్రీయ ఎన్నికల సంరంభములో కాంగ్రెసు ఎన్నికలు జరపడము కష్టసాధ్యము అని కాంగ్రెసు వర్కింగుకమిటీ వారికి తెలియజేసినట్లు తెలుస్తూఉంది.

కాంగ్రెసు బహిరంగ సమావేశము వచ్చే సంవత్సరము ఏప్రిలు మాసములో జరపడానికి నిశ్చయించినట్లున్నూ అందువల్ల కాంగ్రెసు ఎన్నికలు జరపడానికి దూరపువాయిదా వేయడానికి వీలులేదని నీ కాంగ్రెసు ఎన్నికలు జరగక పోయేట్లయితే కాంగ్రెసు బహిరంగ సమావేశాన్ని వచ్చే సంవత్సరము శీతాకాలము వరకున్నూ వాయిదా వేయవలసి ఉంటుందనిన్నీ కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా అజాదున్నూ నెహ్రూయున్నూ తెలియచెప్పినట్లు తెలుస్తూఉంది.

బెంగాలు రాష్ట్రీయ ఎన్నికల విషయములో ఎతెక్షనుబోర్డు నియామకాన్ని గురించి కిరణశంకరరాయితో చర్చించినట్లున్నూ తెలుస్తూఉంది.

రాష్ట్ర సరిహద్దుల విచారణ

కలకత్తా, డిశెంబరు 9: ఈరోజు కాంగ్రెసుకమిటి సమావేశము అయిపోయిన తరువాత మౌలానా అబుల్ కలాం ఆజాద్ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ ఈరోజున కాంగ్రెసుఅధికార సంబంధమయినవిషయాలు చర్చించడములో గడిపోయిందని చెప్పినారు.

రాజప్రతినిధి ప్రసంగం

1 వ పేజీ తరువాయి

వలసినది ఎంతో ఉన్నదని మాకు తెలుసును. చాలా నిరోధము లున్నవని మేము గ్రహించినాము. మే మెరిగిన పద్ధతిని మా శక్తికొలది భారతదేశముకొరకు పాటుబడుతూనే ఉంటాము.

"మీ రాష్ట్ర గవర్నర్ కేసీ వెళ్లిపోవుచున్నందుప మీ తో బాటు నేనున్నూ చింతించుచున్నాను. బెంగాల్‌కొరకు, గడచిన రెండు సంవత్సరములలోనూ, ఆయన పాటుపడినంత శ్రద్ధగా, మరొకరు పాటుపడి ఉండలేదు. అంత అల్పకాలములో ఆయన సాధించిన దానికంటె అధికముగ ఎవ్వరూ సాధించి యుండలేరు. పునరుజ్జీవనకు, అభ్యుదయమునకు ఆయన వాస్తవముగా ఈ రాష్ట్రమునకు దారి చూపించారు.

"మీ కొత్త గవర్నర్‌ను గురించి ఒక్కవిషయం చెప్పగలను. మానవుని కవసరమైన ముఖ్య గుణాలు సాహసము, ఋజువర్తనము, సానుభూతి; ఈమూడు గుణములూ అయనలో ఉన్నవి.

"కే. సీ. పతిహూడా కే. సీ వలెనె ఏకలక్ష్యలక్ష్యంతో దీక్షతో పట్టుదలగా పని చేసేవారి. ఆమె ఈదేశంనుండి వెళ్ళిపోయినప్పటికీ ఆమె సౌజన్యం సద్భావం చిరకాలం వంగదేశీయుల స్మృతిపథంలో ఉండగలవని నేను విశ్వసిస్తున్నాను.

"నేను ఇక్కడ ప్రసంగించి ఒక సంవత్సరం అయింది. ప్రపంచ అవస్థ చాలా మార్పు చెందింది. మనశత్రువులు పతనమైనారు. ఎవ్వరూ అనుకొనునంత వేగంగా, ఎవ్వరూ ఊహించనంత పూర్తిగా లొంగిపోయారు. అయినా, మహామహులు బలాఢ్యులు కూలినా యుద్ధసాధనలు పరికరములు నాశనంకాలేదు. పైగా ముందన్నమలేని మారణయంత్రం ఒకటికొత్తగా వచ్చింది. మానవ నిర్మాణమేఇది. పరమాణువును విచ్ఛిన్నం చేయడంద్వారా ఇది సంభవం అయింది. అధికారంకొరకు దురాశతో దీన్ని ఉపయోగిస్తే ఫ్రాంకిన్‌స్టీన్‌లాంటి రాక్షసిగా తయారై సృష్టికర్తలనే భస్మంచేసి వేస్తుంది. భస్మాసురునిమాదిరి కావచ్చు!

"కాని వివేకంతో మెలగి సరిగ్గా వినియోగిస్తే అది మానవాభ్యుదయమునకు మహత్తరంగా ఉపయోగపడవచ్చు. యుద్ధం నుండి విముక్తి దారిద్ర్యం చాకిరిబరులు సౌభాగ్యం విశ్రాంతి కలుగవచ్చు. ఇప్పటికీ మారణాస్త్రం మంచివారిచేతుల్లోనేఉన్నది. ఈ అస్త్రాన్ని ఎప్పుడూ వివేకంతోనే వినియోగించెదరనే మనం ఆశింపవలం.

"ఈలోపున మనలను శాంతి సమస్యట ఎదుర్కొంటూ ఉన్నవి. ప్రథమ ప్రపంచ సంగ్రామ కాలమున ఫ్రాన్స్ ప్రధాని క్లెమెన్సో, మహాపట్టుదల గల మనిషి. స్థూలదృష్టి గల నాయకులలో ఒకడు. యుద్ధం అంతా ముగిసిపోయిన తరువాత ఒక గ్రంథం వ్రాసాడు. ఆ గ్రంథానికి "విజయఖ్యాతి, విపత్తులు" అని పేరు పెట్టాడు. వీటిని గురించే నేను స్థూలంగా ప్రసంగిస్తాను.

"ముందు మన గొప్పతనం గురించి ముచ్చటిస్తాను. ఈ యుద్ధంనుండి భారతదేశం ఆదనపు ఆర్థిక సంపద పారిశ్రామిక శక్తితో బయటపడింది. ఈ విషయం నిస్సందేహం. ప్రపంచమంతటా పేరు ప్రతిష్ఠలను ఇనుమడింప చేసుకొనినది. తన శక్తిని, భవిష్యత్తును తెలుసుకొనినది. భవిష్యత్తు స్వరూపనిర్ణయమును సరిగ్గాచేసుకో కలిగితే ఇదివరకెన్నడూ లభించియుండనట్టి గొప్ప అవకాశములు ఇప్పుడు

సరిహద్దులకు సంబంధించిన విషయాలన్నూ ఆలోచించినారు. ఒరిస్సారాష్ట్రములో ఉన్న గంజాము కోరాపుట్టీలకున్నూ బీహారు రాష్ట్రములో చక్రధరపూరు, సింగభూములకు సంబంధించిన సరిహద్దు తగాదాలనుగురించి యోచించినారు. ఈ సంబంధమయిన కొయితాలను వగయిరా చూచి విచారించి ఒక నిర్ణయము చేయడానికి శంకరరావు దేవును నియమించినారు.

కర్ణాటక రాష్ట్రీయ కాంగ్రెసు కార్యస్థానాన్ని ధర్వాడనుంచి హుబ్బళ్లికి బదలాయించడానికి వర్కింగ్ కమిటివారు అంగీకరించినారు.

కాంగ్రెసు ఎన్నికల మేనిఫెస్టోను చేపు ప్రకటిస్తారనిన్నీ ఈ మేనిఫెస్టోకు సంబంధించిన విషయాలనే గత మూడు రోజులబట్టిన్నీ ఆలోచిస్తున్నారనిన్నీ మౌలానా చెప్పినాడు.

ఎన్నికలప్రణాళిక చర్చ

కలకత్తా, డిశెంబరు 9: ఈ సాయంత్రముతో ఎన్నికల మేనిఫెస్టోను రెండవసారి సరిదూదవలసి అయిపోయిందని కాంగ్రెసు వర్కింగుకమిటి సభ్యులు ఒకరు చెప్పినారు. మూడవమారు సరిదూదవలసి చేపు ఉదయము అయిపోతుంది. చేపు సాయంత్రము పొడేపూరు సమావేశములో సాపు వ్రాసినది గాంధీజీకి యిచ్చి ఆయన సలహాలను తీసుకొంటారు.

జేర్పడినవి వీటి విషయం తర్వాత మాట్లాడుతాను.

"ఈలోపున మనం 2 విషయాలను గుర్తించాలి. మనం ఏవిపత్తులనుండి బయటపడినామో వాటి ఉగ్రత; తర్వాత ఆ ప్రమాదాలనుండి మనలను ఎవరైతే రక్షించారో వారియెడల కృతజ్ఞత. అక్షరాన్యాలే అపజయ మొందకపోతే యీరవధ ఆశీకుల కెట్టి దుర్గతిపట్టిఉండేదో, ఇటీవల జాపాను, జర్మనీ దురహంకారము ఘాతుకముల గురించి తెలుస్తు ఉన్న కథనములు నూచించుచూ ఉన్నవి. ఆ అతి రాజ్యాల ఓటమి, మన విముక్తి ఐక్యరాజ్యాల సైనికుల ధైర్యసాహసాలు, పనివారి ఓర్పువల్లనే సాధ్యమైనవి. భారతీయులున్నూ ఈ కార్య కలాపమునందు గణనీయమైన భూమికను నిర్వహించారు. వారందరికీ మనం ఋణపడి ఉన్నాము. భావం, మాట, పనిద్వారా ఈ ఋణం తీర్చుకోవలసిందని మిమ్ములను కోరుతున్నాను.

"సర్ క్రిప్స్ నా కార్యవర్గ సభ్యులకు స్తుత్యుపహారము తెలిపినందుకు సంతోషిస్తున్నాను. వారందుకు అర్హతకలిగియున్నారు. కేంద్ర ప్రభుత్వంలోఉన్న మేము దూషణల కలవాటుపడి ఉన్నాము. యాచిసునికి డబ్బునకంటె తిట్లు తన్నులు ఎక్కువగా దొరుకుతూఉంటవి. మేమున్నూ అదేస్థితిలో ఉన్నాం. కాని మీరుమాత్రం చాలా ఉదారంగా ప్రవర్తించారు. నిష్పక్షపాతంగా విచారిస్తే ఈ యుద్ధకాలంలో కార్యవర్గ సభ్యులు వివేకంతోటే సామాన్యంతోనూ భారతీయ వ్యవహారాలను నిర్వహించినట్లు రూఢికాగలదు. కాని మానవకార్యములలో పరహితము కాజాలువుగదా! ఈ కార్యవర్గసభ్యులు, ప్రధానంగా హెచ్చుగా భారతీయులే కూడా.

"మీరు అన్నట్లు ఆకస్మాత్తుగా యుద్ధం ఆగిపోవడంతో శాంతికి భారతదేశం తయారుగా లేకపోయినమాట వాస్తవమే. అంతిమాత్రాన మారదృష్టి లేకపోయిందనిగానీ, ఎంతో చేయకుండా ఉండిపోయిందనిగాని నేపోహపడరాదు. శాంతికాలమునకు అవసరమైన సన్నాహములు దాదాపు ఒక సంవత్సరంగా జరుగుతూ ఉన్నాయి. కాని ప్రపంచంలోని అన్ని ఇతరదేశాలవారిమాదిరే మేమున్నూ యుద్ధం మరొక ఆరుమాసాలు సాగుతుందనుకున్నాం. శాంతిసమయంలో యుద్ధానికి తయారుకావడం తేలికగాని యుద్ధకాలంలో శాంతికి తయారుకావడం అంతసులభంకాదు యుద్ధమప్పుడు జాతి మహావిపత్తులో ఉండి ఉనికికొరకే పోరాడుచూ ఉన్నదిగాని, లేక పూర్తివిజయమును సంపాదించుటకు ద్విగుణీకృతంగా పోరాడుతూ ఉండగా గాని, ముందు రానున్న శాంతికి ఏర్పాట్లు చేయడానికి సైన్యం నుండిగాని, ఆయుధ ఉత్పత్తి యంత్రాలయలనుండిగాని పనివారిని పిలిపించుట సాధ్యంకాదు, సరిగాదు. అంటే మీ ఆహారపదార్థాలను ఇష్టం వచ్చినంతగా కావాల్సినంతగా తుపాకుల తయారీకి మార్చవచ్చునుగాని, తుపాకులను తిరిగి అదేవిధంగా ఆహారపదార్థాలుగా మార్చడం వీలుకాదు. అయినప్పటికీ మాకు సాధ్యమైనంతా మేము చేస్తూనే ఉన్నాము. యుద్ధంనుండి శాంతికి జరుగు మార్పునుగురించి ముచ్చటించే పూర్వం కంట్రోల్సుగురించి కొద్దిగా చెపుతాను.

"రణరంగంలో ఆయుధప్రయోగం ఆగిపోవడంతోటే తిరిగి మామూలు పరిస్థితులు ఏర్పడుతవనీ, అన్ని నిర్బంధాలు, నియమాలు, కంట్రోల్సు తొలగిపోతవనీ నిర్హేతుకమైన అభిప్రాయముంది. ఆ అభిప్రాయ పడినవారందరూ ఎప్పుడూ ఆశాభంగం చెందుతూనే ఉంటారు. కొంచెం శ్రద్ధగా జాగ్రత్తగా పరిశీలిస్తే ఈ విధమైన విశ్వాసానికి, ఆధారం ఏమీలేదని, ఉండదని స్పష్టం అవుతుంది. విపరీతమైన జ్వరంతో బాధపడుతూఉన్న రోగి ఉష్ణం తగ్గిపోగానే ఆరోగ్యవంతుడై మామూలు మనిషి అవుతాడా? కాడు. మామూలుభోజనమూ చేయలేడు. పూర్తిగా కోలుకోనేందుకు కొంతకాలం పడుతుంది. పూర్తిగా కోలుకోకముందే యథారీతిని ప్రారంభిస్తే తిరిగి ఆస్పత్రికి పోవలసివస్తుంది.

"యుద్ధకాలపు కంట్రోల్సు రణరంగంలో జరుగుపోరాటంవల్ల ఉత్పన్నంకావు. అందుకు కారణమైన పరిస్థితులు యుద్ధం ముగిసిపోయిన తరువాత చాలాకాలం వరకూ ఉంటవి. వెంటనే ఆ పరిస్థితులను తొలగించివేయడానికి వీలుగాదు. తిరిగి మామూలు ప్రకారం యంత్రాలయములు పనిచేసి సమృద్ధిగా వాగ్దాన్లు దొరికేవరకూ ఈ కొరత ఉంటూనే ఉంటుంది. ఇవి ఇలా ఉన్నంతకాలం కంట్రోల్సు ఉండక తప్పదు, క్రమంగా, ఒక పద్ధతిని అనుసరించి కంట్రోల్సుఉపసంహారం జరగాలి. వీలుకలిగిన వెంటనే అది జరిగి తీరుతుంది.

భారతీయసేనలను ఇండోనేషియా స్వాతంత్ర్యమును హరించుట కుపయోగించుజరుగుటలేదనీ, అసలు స్థితిని ప్రచారం చేయడంలేదనీ, భారతసైనికులు కేవలం పోరాడవలసినప్పుడు మాత్రమే ఆ పనిచేయడానికే వెళ్లినారనీ, ఆపని పూర్తికాగానే తిరిగి రప్పిస్తారనీ, అంటూ అతివాదుల నర్వలవల్ల ఈపనికి అంతరాయం కలిగిందనీ పీరి. తో ఖారతీయ సైనికులు పోరాడవలసినప్పుడు మాత్రమే అన్నారు. ఈ బాధ్యతనుండి భారతీయ సైనికులు బయటపడితే తప్పనంటె సంతోషించేవాడెవ్వడూ ఉండరనీ చెప్పారు.

పంచమాంగదళాలు

(1-వ పేజీ తరువాయి)

కుంటామనీ, ఆ తరువాత ఎవరికోవ వారిజేనీ అతనన్నాడు.) ప్రతివాడికీ ఒకపూట భోజనంపెట్టి, 3 షిల్లింగులకూలీ ఇచ్చి రమ్యమైన టెహరాన్‌లో డిమాన్‌స్ట్రేషన్లు చేయించారు. ఈప్రదర్శనాలేర్పరచి నడిపించినోట్యూడే నాయకులకు తలకు పదిపౌను షిల్లింగులుకూడా ముట్టినై. ఈ విషయాలన్నీ టెహరాన్‌లోఉన్న ప్రతివాడికీ తెలుసును.

పదిపౌన్లు లంచం ముట్టజెబితే చాలు, టెహరాన్‌లో ఏపత్రికైనా సరే మనం చెప్పినట్లుగా సంపాదకీయం వ్రాసి అచ్చువేస్తుంది. అందుచేత పత్రికలు రష్యాకనుకూలమైన సంపాదకీయాలు వ్రాయడంలో ఆశ్చర్యమేమీలేదు.

సంధిషరతుల ప్రకారం రష్యన్లు మార్చి 2 వ తేదీలోగా తమ సేనలను ఉపసంహరించుకొని, ఆక్రమిత మండలాన్ని వెళ్లి యా కప్పగించితేగాని ఇప్పుడు పాదుకొనిపోయిన అనుమానము తొలగదు.

విదేశాంగమంత్రుల సమావేశం

1 వ పేజీ తరువాయి

ఆ ఒక్క విషయం మాత్రమే గాక మరికొన్ని విషయాలుకూడా చర్చింపబడును. బాల్కనురాజ్యాల వ్యవహారాలు, డార్డెనెల్సు జలసంధి కంట్రోలు అధికారము, పరిషియా వ్యవహారం జపానులో రష్యాకూడా అధికారం వహించుట, మొదలగు విషయములు చర్చింపబడును. అంతేగాక, వలసరాజ్యాలకు స్వపరిపాలనాధికారమును యివ్వవలెనని రష్యా చాలా పట్టుదల వహించుచున్నది. కనుక, యీ విషయం చర్చింపబడును.

డిసెంబరు 15 తేదీ యీ సమావేశం ఆరంభమగును.

జనవరి మాసంలో లండనునగరమందు ప్రపంచ రాజ్యాలసభ జరుగును. ఆసభ జరిగేనాటికి పెద్ద మిత్రరాజ్యాలలో గల పరస్పర విభేదాలు దురభిప్రాయాలు తొలగిపోవాలి. ముఖ్యమైన వివాదములు పరిష్కారము కావాలి. అందుకొరకైయీ మాస్కో సమావేశం విధిగా జరిగితీరాలి. ఈసమావేశం యెన్ని దినములు జరుగునో యిక నిర్ధారణ కాలేదు. ఇదివరకు అక్టోబరులో విదేశాంగ మంత్రుల సభజరిగింది. కాని అప్పుడు సమాధానమేర్పడలేదు. జనవరిలో జరిగే ప్రపంచ రాజ్యాల సభాసమావేశమునకు ప్రారంభ సన్నాహములను చేయుటకై ప్రస్తుతమొక సన్నాహసభ జరుగుతోంది. ఈవిదేశాంగ మంత్రుల సమావేశం సదరు సన్నాహసభకు దైర్యోత్సాహములను పురికొల్పుమన్నది.

ఖాన్ని అధీన రాజ్యాలకు వర్మకర్తృత్వాధికారమును మాత్రమే దహించవలెననియు ఒక దేశంమీద యింకో దేశము వారు అధికారం వహించి అనుభవించుటకు వీలులేదనియు ఒక ధర్మసూత్రము ప్రపంచరాజ్యాల సభా సమావేశంలో తీర్మానింపబడెను. ఆయా పరాధీన రాజ్యములకు తాత్కాలికరీగా ఒక ధర్మపరిపాలక కమిటీని ఏర్పాటు చేయవలెనని యుగోస్లావియా ఇదివరలో ఒక సవరణ ప్రతిపాదించి యుండెను. ప్రపంచరాజ్యాల సభా కార్యాలయమునకు స్థిరమైన కార్యాలయము ఎక్కడఉండవలెనే విషయముకూడా నిర్ణయములు కావలసియున్నది. ఉత్తర అమెరికాలో యీ కార్యాలయమును ఏర్పాటుచేస్తే బాగాఉంటుందని కమిటీ సిఫార్సుచేసింది. పోలెండులో ఏర్పాటు చేయవలెనని మరొక సూచన చేయబడెను.

రష్యా రాయబారి

అంకారా, డిసెంబర్ 9: టర్కీలో రష్యా రాయబారిగ ఉన్న ఎమ్. ఎన్. గ్రడోవ్ నిన్న అంకారాలో టర్కీ విదేశాంగమంత్రి హస్సన్ సాజాతో చాలాసేపు సంభాషించాడు. దేన్నిగురించి మాట్లాడుకొన్నదీ ఇంకా బైట పడలేదు; టర్కీనాయిల్ కమ్యూనిస్టు ప్రతికూలంగా విద్యార్థులుచేసిన అల్లరులగూర్చియే అయివుంటుందని భావిస్తున్నారు.

ఇండియన్ గెలుపు

చెన్నపురి, డిసెంబరు 10: ఆఖరు రోజు పెట్టుమాటలో 2½ గ.లకు ఆస్ట్రేలియను జట్టువారు అందరూ 275 పరుగులు తీశారు.

ఇండియను జట్టు 3-45 గం 90 పరుగులూ వర్షపు వలికెట్టుతో గెల్చిరి.

జపానువారిని నిరాయుధుల చేయడానికే వచ్చినవారనీ, ఆపని పూర్తికాగానే తిరిగి వచ్చివేస్తారనీ, అంటూ అతివాదుల నర్వలవల్ల ఈపనికి అంతరాయం కలిగిందనీ పీరి. తో ఖారతీయ సైనికులు పోరాడవలసినప్పుడు మాత్రమే అభిప్రాయముంది ఆ అభిప్రాయ పడినవారందరూ ఎప్పుడూ ఆశాభంగం చెందుతూనే ఉంటారు. కొంచెం శ్రద్ధగా జాగ్రత్తగా పరిశీలిస్తే ఈ విధమైన విశ్వాసానికి, ఆధారం ఏమీలేదని, ఉండదని స్పష్టం అవుతుంది విపరీతమైన జ్వరంతో బాధపడుతూఉన్న రోగి ఉష్ణం తగ్గిపోగానే ఆరోగ్యవంతుడై మామూలు మనిషి అవుతాడా? కాడు. మామూలుభోజనమూ చేయలేడు. పూర్తిగా కోలుకోనేందుకు కొంతకాలం పడుతుంది. పూర్తిగా కోలుకోకముందే యథారీతిని ప్రారంభిస్తే తిరిగి ఆస్పత్రికి పోవలసివస్తుంది.

"యుద్ధకాలపు కంట్రోల్సు రణరంగంలో జరుగుపోరాటంవల్ల ఉత్పన్నంకావు. అందుకు కారణమైన పరిస్థితులు యుద్ధం ముగిసిపోయిన తరువాత చాలాకాలం వరకూ ఉంటవి. వెంటనే ఆ పరిస్థితులను తొలగించివేయడానికి వీలుగాదు. తిరిగి మామూలు ప్రకారం యంత్రాలయములు పనిచేసి సమృద్ధిగా వాగ్దాన్లు దొరికేవరకూ ఈ కొరత ఉంటూనే ఉంటుంది. ఇవి ఇలా ఉన్నంతకాలం కంట్రోల్సు ఉండక తప్పదు, క్రమంగా, ఒక పద్ధతిని అనుసరించి కంట్రోల్సుఉపసంహారం జరగాలి. వీలుకలిగిన వెంటనే అది జరిగి తీరుతుంది.

భారతీయసేనలను ఇండోనేషియా స్వాతంత్ర్యమును హరించుట కుపయోగించుజరుగుటలేదనీ, అసలు స్థితిని ప్రచారం చేయడంలేదనీ, భారతసైనికులు కేవలం

రాష్ట్రీయ ఎసెంబ్లీ ఎన్నికలు

కాంగ్రెసు ఎన్నిక ప్రణాళిక

గ్రామోద్ధరణ రైతు జనోద్ధరణ

కాంగ్రెసు ప్రధాన సంకల్పం

కలకత్తా, డిసెంబరు 9: రాష్ట్రీయ శాసనసభలకు జరుగనున్న ఎన్నికలలో కాంగ్రెసు పార్టీవారి ముఖ్య లక్ష్యములను నిర్వచిస్తూ ఎన్నిక ప్రణాళిక ముసాయిదా కలకత్తాలో సమావేశమైన కాంగ్రెసు వర్కింగుకమిటీ వారిచే తయారు చేయబడినది.

ఇది గాంధీమహాత్ముని కి నివేదింపబడును. దానిని గాంధీజీ ఆమోదించిన తర్వాత వర్కింగు కమిటీ తిరిగి చర్చించి ఖాయపరచబడును. ఈప్రణాళిక మంగళవారంనాడు గాని బుధవారం నాడు గాని వర్కింగు కమిటీవారిచే ప్రకటింపబడును. 1936 సం॥ లో ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెస్ మహాసభ యే ప్రణాళికను తయారుచేసినదో ఇంచు మించు అదే పద్ధతిగా ఈముసాయిదా కూడా తయారు చేయబడినది. దీనిలో గాంధీగారి సిద్ధాంతములు నెహ్రూగారి సిద్ధాంతములు చేళ్ళ వింపబడినవి.

గత పదిసంవత్సరములలోనూ యుద్ధకారణంగానేమి ఇతర కారణములచేతనేమి దేశంలోకలిగిన మార్పులను గమనించి ప్రజా సామాన్యమును ఆర్థికంగాను సాంఘికంగాను ఉద్ధరించడానికి తగిన కార్యవిధానములను ఇందులో పొందుపరచియున్నారు. దేశములోని ప్రధాన కీలక పరిశ్రమలను ప్రభుత్వాధీనముచేయు సంకల్పింపబడినది. కార్మికులకు సవ్యమైన కనిష్ఠ వేతన ప్రమాణము ఉండవలెననియు, కర్షకులకు సరియైన అనుదరకపు పద్ధతులు ఏర్పాటు చేయవలెననియు సహకార పరపతి సంఘములద్వారా వ్యవసాయమును కొనసాగించు వలెననియు మధ్యవర్తులను సాహుకార్లప్రమేయం లేకుండా సహకార సంఘముల ద్వారా రైతులు తాలూకు పంట సరుకులను కొని అమ్మించుటవల్ల రైతుకు ఎక్కువధర గిట్టుబడి అనునట్లుగా చేయవలెనియు, రైతుల

పెండరులు

మద్రాసు సిటీలో గవర్నమెంటు

ఆస్పత్రులకును, యితరచోట్ల ఆస్పత్రులకును 1946 ఏప్రిలు 1 వ తేదీ లగాయతు 1947 మార్చి 31 వరకు కావలసిన ఆస్పత్రి ఆహారపదార్థములు, యితరవస్తువులు సప్లయి చేయుటకు ఆయా ఆస్పత్రుల సూపరింటెండెంటులచే 1946 జనవరి 7 వ తేదీ సోమవారము మ॥ 2 గంటలవరకు టెండర్లు తీసికొనబడును.

టెండరుపరతుల అచ్చు కాపీ, ప్రతి ఆస్పత్రికి కావలసిన వస్తువుల షెడ్యూలు, టెండరు కాల టెండరు ఫారములకు, మద్రాసు రిజర్వుబ్యాంకు ఆఫ్ యిండియాలో గాని, యింపీరియల్ బ్యాంక్ ఆఫ్ యిండియా బ్రాంచీలలో దేనియందైనగాని, రేగవర్నమెంటు ట్రెజరీలో గాని, మద్రాసు గవర్నమెంటు జనరల్ XXVII-Medical, Miscellaneous భాతాలో, ఫారము 1-కి రు 1/- చొ॥న చెల్లించి సదరు చలానా రశీదును ఆయా ఆస్పత్రి సూపరింటెండెంటుకు పంపి దరఖాస్తు చేసికొన్నయెడల సప్లయి చేయబడును.

జగత్ప్రసిద్ధిగాంచిన సెక్సు స్పెషలిస్టు

మీరు అలసినట్లుగాను, బలహీనముగాను వున్నట్లయితే సిటీలో పేరొందిన సెక్సు స్పెషలిస్టు డాక్టరు నారూ గారితో స్వయముగా సంప్రదించుడు. వారు మిమ్ములను బాగా పరీక్ష చేసి, మీరు నీరసించిన దానికి సరియైన చికిత్స సలహా యిచ్చెదరు. మీ బలహీనతకు కారణమును తెలిపి, మీకు తృప్తి కలుగునట్లుగా చికిత్స చేసెదరు. ప్రత్యేకముగా రక్తము, గర్భకోశ సంబంధమైన వ్యాధులకు, అకాల వృద్ధాప్యమునకు చికిత్సచేసి తిరిగి పునర్ యౌవనమును చేకూర్చెదరు. డాక్టరు నారూ, నారు హాస్పిటల్ 24 బ్రాడ్వే, మదరాసు, మరియు నారూ హాస్పిటల్, 283 అవెన్యూ రోడ్డు, (సిటి మార్కెట్ సైడ్) బెంగుళూరు సిటీ. సంప్రదించు వేళలు: ఉ॥ 8 మొదలు 12 గం॥లు సా॥ 4 మొదలు 8 గం॥ లవరకు. ఆదివారాలు, కలవుగోజులలో గూడ తెరచియుంచబడును. జవాబులకు పోస్టేజి పంపుడు సరా:—స్త్రీల జబ్బు లన్నియు నూటికి నూరుపాళ్లు గ్యారంటీతో బాగుచేయబడును. అంతయు రహస్యముగా వుంచబడును.

అభ్యర్థులను నిర్ణయించేప్పుడు,

జిల్లా సేవకులసంఘంతో సంప్రదించాలి

జిల్లా కాంగ్రెసు సేవకుల మహాసభ తీర్మానం

మదనపల్లి, డిసెంబరు 6: నిర్మాణ కార్యక్రమం మున్నగు కార్యక్రమాలను క్రమంగా కొనసాగించడానికి కె. వరదాచారిగారి అధ్యక్షతను చిత్తూరుజిల్లా కాంగ్రెసు సేవకుల మహాసభ నిన్న జరిగింది. ఆహ్వాన సంఘాధ్యక్షులు ఎం. వి. పాపన్నగుప్తగారు సభ్యులిని ఆహ్వానిస్తూ జాతీయోద్యమాన్ని గూర్చి నిర్ణయించారు. టి. జి. గుప్త, పి. తిమ్మారెడ్డి ఎం. సుబ్రహ్మణ్యరాజు, టి. ఎన్. కృష్ణారెడ్డి మున్నగువారు ఉపన్యసించారు. రాష్ట్రీయ కాంగ్రెస సభలకు గాని స్థానిక సంస్థలకుగాని అభ్యర్థులను నిర్ణయించేప్పుడు ఈ జిల్లా సేవకుల సంఘంతో సంప్రదించి చురుకుగా పని చేస్తున్న కాంగ్రెసు సేవకులకే నియమించాలని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డువారిని కోరారు. జాతీయ సంరంభములూను, ఎన్నికల విషయంలోను, జాతిమత విభేదాలను పెట్టకూడదు. ఒక్కొక్కరు ఒక్కటికంటె యించిక పదవులకై పాకులాడకూడదు అని తీర్మానించారు. టి. ఎన్. కృష్ణారెడ్డిగారు అధ్యక్షులు, టి. కె. టి. టి. తాతాచారిగారు ఉపాధ్యక్షులుగా, వి. కృష్ణమూర్తిగారు, కార్యదర్శి కె. సుబ్బారావు, ఎం. సుబ్రహ్మణ్యరాజుగారలు సహాయ కార్యదర్శులు, మరి పదిమంది సభ్యులుగల కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

రాయచోటి

వి. కృష్ణమూర్తిగారు రాయచోటి నుంచి ఇలా తెలుపుకున్నారు: ఇక్కడ బియ్యంకొరత 2 నెలలుగా ఏర్పడింది. బియ్యందొరక్క ప్రజలు నానాబాధలూ పడుతూన్నారు. వరిపంట రానందునగా ఇబ్బందిగా ఉంది. గ్రామాల్లోకూడా బియ్యం దొరకడంలేదు. ప్రస్తుతం ఒక రోజు తెల్లజొన్నలు, ఒకరోజు బియ్యం ఇవ్వబడుతున్నది. పంచదార జొత్తిగా దొరకడంలేదు.

చేనేత విద్యాలయ పట్టప్రదానోత్సవం

వడుకునూలు నేయుటానికి ప్రోత్సహించి నూలుకొరత తీరేట్లుపనిచేయుడమవసరం

మంగళగిరి, డిసెంబరు 6: అఖిల భారత నేతపాసంఘం ఆంధ్రశాఖ కార్యదర్శి శ్రీ వేమూరి నారాయణమూర్తిగారు ఇవాళ జరిగిన పట్టప్రదానసభకు అధ్యక్షత వహించారు. రాష్ట్ర చేనేత పారిశ్రామికసంఘ ప్రధాన కార్యదర్శి ప్రకాశం టయ్యగారు వేమూరి నారాయణమూర్తిగారిని యోగ్యతా పత్రాలు పంచవలసిందిగా కోరారు. అనారోగ్య కారణంగా శ్రీ భక్త కొండ వెంకటప్పయ్యగారు ఈ సభకు అధ్యక్షులుగా రాలేకపోయినారు. నారాయణమూర్తిగారుతో స్థానం అలంకరించి పట్టప్రదానం చేయాలని కోరారు. పట్టప్రదానముచేస్తు నారాయణమూర్తిగారు, దేశమునకు గాంధీజీ ఎట్లో, ఆంధ్రదేశమునకు కొండ వెంకటప్పయ్యగారు అట్టివారు అని చెప్పారు. తమ ద్వారా వారికి పట్టములిస్తున్నట్లు భావించవలసిందని చెప్పి, వెంకటప్పయ్య పంతులుగారి యీసంస్థ దేశాన్ని చదివారు. చేనేత పరిశ్రమ మనదేశమున సంఘజీవితమునకు ఆయువుపట్టుగా నున్నది. యీపరిశ్రమ వేదకాలమునాటి నుండియు ఉన్నతిచెంది అనేక శతాబ్దములనుండి భారతీయుల యున్నతియును దేశదేశములకు చాటించి యీ పరాధీనస్థితి వచ్చిన పిమ్మట మూలబడి, ఈ వృత్తి నవలంబించిన పారిశ్రామికులకు నానాటకూడుగుడ్డలుకూడ లేని దుస్థితి సంప్రాప్తమైనది. దేశ స్వాతంత్ర్యము స్థాపితమైన పిదప మీ కృత్తి కప్పు గౌరవస్థానము బడయగలదని యాశించుచున్నాము. జాతీయ ప్రభుత్వ ధర్మశులలో యీవస్త్ర పరిశ్రమను వృద్ధిగావించుట ముఖ్యాంశమని వేరుగా చెప్ప నవసరములేదు. ఆ ప్రభుత్వము స్వల్పకాలములోనే మనకు సిద్ధించగలదని నా ఆశయము. మీరు ఆ మహోన్నతాదర్శసిద్ధికి తోడ్పడి ఎవరేని ఉత్సాహమును త్యాగమును ప్రదర్శించెదరుగాక యని కోరుచున్నాను. నేను రాజాలనందుకు నన్ను మన్నించవలెనని వేడుచున్నాను.

తరువాత 63 గురు విద్యార్థులకు పట్టప్రదానం చేశారు. విద్యాలయం ప్రిన్సిపాల్ కామేశ్వర రహూకొండరావుగారు, రాష్ట్ర చేనేత సంఘ ఆశయములు సిద్ధించటానికై సర్వధా కృషిచేయాలని విద్యార్థులను కోరారు. ప్రస్తుతం నూలు ఇబ్బందివల్ల పారిశ్రామికులు బాధపడుతున్నారు. వారిని వడుకు నూలు నేయుటానికి ప్రోత్సహించి నూలు కొరత తీరునట్లు పనిచేయుటము అవసరము. చేనేతవారు ముందు ముందు పూర్తిగా వడుకు నూలుపై ఆధారపడవలసి ఉన్నది. ఇప్పటి నుంచీ మిల్లు నూలు నేయడం మాని వడుకునూలు నేతకు పారిశ్రామికులు అలవాటు పడేట్లు వారిని చేయాలి అని చెప్పారు. ప్రశస్త పౌరులుగా ఉండాలని ప్రబోధించారు.

తాడిపత్రి శ్రీ కంకంగారు మాట్లాడుతూ, విద్యార్థులు ఇక్కడ పొందిన విజ్ఞానాన్ని తమ నంటి తీసుకొనిపోయి పారిశ్రామికుల మధ్య ప్రబోధం చేయాలి అని చెప్పారు. అక్కల కోటయ్యగారు, విద్యార్థులు ప్రజలమధ్య దీపికలవలె స్వయం ప్రకాశకులై సేవానిరతితో మెలగాలి అని చెప్పారు. ఊట్ల కొండయ్య, గంటి మహాదేవస్ గోపినారాయణరావు మున్నగువారు విద్యార్థులూ మాట్లాడారు. విద్యార్థుల ఉపన్యాసాల తరువాత నారాయణమూర్తిగారు, చేనేత ప్రచారం చక్కగా సాగుతున్నది. క్రమబద్ధంగా కాంగ్రెసు ప్రచారం కంటె మిన్నగా ఉన్నది అని చెప్పారు. ప్రగడ కోటయ్యగారి వందన వాచకంతో సభ ముగిసింది.

ఈతివిజనుకుచెందినవారినే అభ్యర్థిగా నిలబెట్టాలి

మంగళగిరిలో ఈ నెల సంటూరు-సత్తెనపల్లి కాంగ్రెసు సేవకుల, అభిమానుల సమావేశం మేకా కోటిరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. రానున్న శాసనసభ ఎన్నికలలో ఈ కివిజనుకు చెందినవారికే కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టాలని ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డువారిని కోరుతూ తీర్మానించారు.

శ్రీశైలం గనులు లక్ష్మీనారాయణ శాస్త్రిగారి మృతికి సానుభూతి

తెనాలి, డిసెంబరు 5: తాబూకా హైస్కూలు సాలకట్టలోనివారును శ్రీ భాగవతుల లక్ష్మీనారాయణ శాస్త్రిగారి మృతికి సంతాప సూచకంగా తాలూకా హైస్కూలు ఉపాధ్యాయ సంఘంవారూ పాలక సంఘంవారూ చింతపడ్డారు. కుటుంబానికి సానుభూతి తెలిపారు. స్కూలుకు ఒకరోజు సెలవిచ్చారు.

సత్యవేడు పిర్కా రాజకీయ సభ

సత్యవేడు, డిసెంబరు 5: వెంకటగిరి కాంగ్రెస్ అధ్యక్షులు వేణుగోపాల రెడ్డిగారి అధ్యక్షత కింద సత్యవేడు పిర్కా రాజకీయసభ ఈ ఉదయం జరిగింది. మాజీ పార్లమెంటరీ కార్యదర్శి వి. ఎస్. మూర్తిగారు జాతీయపతాకోత్సవం జరుపుట, ప్రస్తుత దేశపరిస్థితి, ప్రజల కర్తవ్యాన్ని గురించి ఉపన్యసించారు. మాజీ పార్లమెంటరీ కార్యదర్శి ఎం. భక్తవత్సలంగారు సభా ప్రారంభోత్సవం జరిపారు. భారత స్వాతంత్ర్య పోరాటమే జాతీయ సమరంలో సర్వశక్తులూ పాల్గొనవలసివుంటుందని పౌనరించారు. కాంగ్రెస్, రైతుసంఘాలలో రైతులు విరివిగా చేరి స్వాతంత్ర్య పురోభివృద్ధుల సాధనకు గట్టి పునాదులు వేసుకోవడం అవసరమని అధ్యక్షులు ప్రసంగించారు. పిర్కా భవన నిర్మాణానికి దుష్యంతరాజుగారు సగం ఖర్చు భరిస్తామన్నారు. మిగతా సగాన్ని రైతులవద్ద చందాలు వసూలు చేయాలనీ, నీటిపారుదల విషయంలో ప్రభుత్వం తగినవసతిని కలిగించాలనీ సభ్యులు తీర్మానించారు.

మాదరపాకం, సత్యవేడు, ఆరణి, వరదయ్యపాళెం గ్రామాలలో చేనేత కార్మికులకు నూలుగిడ్డంగులు పెట్టి ప్రభుత్వం నూలు సప్లయి చేయాలనికూడా తీర్మానించారు. పొన్నెం రామకృష్ణయ్యగారు, మద్రాసు 1వ సర్కిల్ కాంగ్రెస్ కార్యదర్శి కృష్ణన్ గారు తీర్మానాలపై ఉపన్యసించారు. మాదరపాకం, కాలమనాయుడుపేట, ఇరగళం, కొల్లమం, వరదయ్యపాళెం గ్రామాలలోకూడా పై కాంగ్రెస్ ప్రముఖులు సభలు జరిపారు.

7 వ తేదీ సాయంత్రం మీంజూరు గ్రామంలో వేణుగోపాలరెడ్డిగారు బహిరంగ సభలో ప్రస్తుత రాజకీయపరిస్థితిని గురించి ఉపన్యసించారు. డా॥ ఎం. వి. శర్మగారు రైతుసంఘ తీర్మానాలనుగురించి మాట్లాడారు. ఒ. వి.

పొన్నేరి రైతుసంఘం

పొన్నేరి రైతు కాంగ్రెస్ కమిటీ సమావేశం 7 వ తేదీన జరిగింది. మహాత్ముడు మద్రాసు వచ్చినపుడు పొన్నేరులో వారిని సత్కరించి 5 వేల రూపాయలు ఇవ్వడానికి తీర్మానించారు. రైతు కాంగ్రెస్ నడపడానికి విరాళాలద్వారా రు 1500 లు రైతులవద్ద వసూలుచేయ తీర్మానించారు. నీటిపారుదల, రైతుల ఇతర అవసరాలను గురించి తీర్మానించారు. ఒ. వి.

ఆత్మహత్య?

చీరాల, డిసెంబరు 2: దాసరిమాణిక్యం (కళావంతులు) అనే స్త్రీని మొన్న ప్రమాదమైన స్థితిలో ఆస్పత్రికి చేర్చారు. నిన్న ఆమె చనిపోయింది. ఈమె దయస్సు 30 సం. లు. మేజస్ట్రేటుగారు మరణవాంగ్మూలము రికార్డు చేయుటకై రాగా ఆమె తెలివిలేకుండా ఉంది. ఆమెకొంగున పెనపల్లితో బ్రాయబడిన నాలుగు చీట్లు కనబడినవి. మేజస్ట్రేటుగారు వాటిని దర్యాప్తుకై పంపారు. ఆర్మహార్యవల్ల మరణం సంభవించి ఉంటుందని శవపంచాయితీదార్లు అభిప్రాయపడ్డారు. పోలీసువారు యింకా దర్యాప్తు చేస్తున్నారు.

రైలుపెట్టెల మెట్లమీద నుంచుని ప్రయాణం చేసినందుకు జరిమానాలు

చీరాల, డిసెంబరు 2: గత నెల 29-వ తేదీ మధ్యాహ్నం వచ్చిన గూడూరు ప్యాసింజరు రైలుపెట్టెల మెట్లమీద నుంచుని ప్రయాణం చేసారని 21 మంది ప్రయాణీకుల మీద దేశరక్షణ చట్ట నిబంధనల కింద ఒంగోలు రైల్వే పోలీసువారు ఇక్కడి సబ్ మేజస్ట్రేటు కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. ముద్దాయిలు నేరము చేసినవారని భావించి ఒక్కొక్కరికి రు 10 లు జరిమానా, లేకుంటే 10 రోజులు కఠినపుయిమా నిన్న తీర్పు చెప్పబడింది. అందరూ జరిమానాలు చెల్లించారు.

తెనాలి కాఫీ హోటల్సు మూయబడెను

తెనాలి, డిసెంబరు 8: నిన్న కాఫీ, టియ్యం సోడాలు చాలా తక్కువగా దొరకటమే చేయబడుచున్నందున అందుచు గ్రామీణులు తెనాలిలో సుమారు 100 కాఫీహోటళ్ళు మూయబడెను. కాఫీ హోటళ్ళు సుఖముగా తమకు దొరకవలసి యిబ్బందులను తొలగించుటకై పౌరులు తోడ్పడవలెనని విజ్ఞాపించి. ప్రజలకు ఫలహారములు లేనందున చాలా చిక్కుపడుచున్నారు. పట్టణంలో ఎక్కడనను ఫలహారము లభించుటలేదు. కాఫీహోటళ్ళవారి బుబ్బుంగులు తొలగింపబడేవరకు యీ పద్ధెయింకా సాగుచుండ గలదు.

స్వాతంత్ర్యమొసంగుతే దీ

నిర్ణయింపనందుకు మేజర్ సైమండ్సు సంతాపము

కేంద్రజ్ఞి, డిసెంబరు 8: కార్మికపక్ష పార్లమెంటు సభ్యుడు మేజర్ డి. ఎల్. సైమండ్సుగారు కేంద్రజ్ఞి విశ్వవిద్యాలయ త్రిటిషు భారతవిద్యార్థుల సభలో ప్రసంగించారు. మే నెలలోపుగా భారతదేశమునకు స్వాతంత్ర్య ముదంగానూ ఆ నెలలో లేబర్ ప్రభుత్వము నిర్ణయించనందుకు సంతాపము వెలిబుచ్చిరి. శ్రీ సుభాష్ చంద్రబోసుగారు అధ్యక్షతవహించిరి.

భారతదేశమునకు సంపూర్ణ స్వాతంత్ర్యము యుద్ధానంతరమే అని ప్రధానులవారితో కూడినవిగా నుండవలదనీ, భారత స్వాతంత్ర్యార్థులు కార్మికపక్ష రాజకీయ పత్రికలతోను, పార్లమెంటు సభ్యులతోను మాత్రమే కూడినవిగా వుండవలెనని సభ్యులకు నుడివెను. భారతదేశమునకువెళ్లు కార్మికపక్ష నాయకవర్గమునకు త్రి॥ హారోల్డ్లాస్కీగారు, నాయకులుగా నుండవలెనని అధ్యక్షులు గావించిన సూచనకు కాన్సర్వేటివ్ పక్షపాతులను విద్యార్థులనేకులు అసమ్మతి తెలిపిరి. ఇదివరలో అనేక రాయల్ కమిషన్లు సహృద్భావరాయబారములు భారతదేశమువెళ్ళి యుండినను భారతదేశ ప్రతిపత్తి యించుకంతయైనను పెంచుకపోయెనని చౌదరీగారనిరి.

అధ్యక్షుని అభిప్రాయములో మేజర్ సైమండ్సుగారు యేకీభవించలేదు. అన్ని పక్షముల వారితో కూడిన పార్లమెంటరీ సహృద్భావరాయబారవర్గము భారతదేశమువెళ్ళి యుండినచో భారతదేశ ప్రతిపత్తి యించుకంతయైనను పెంచుకపోయెనని చౌదరీగారనిరి.

కర్నూలు

మొహరంపండుగ సందర్భంలో ఈ 5 నుంచి 16 లోపల పేషాలు, ఊరేగింపులు, సభలు జరుగు నున్నవని నోయిదల చేసారు. 24 గంటలముందర తెలుపుచుంటి. ఉత్తరువుపొందినదేతప్ప జరపరాదనిపోలీసు డెప్యూటీ సూపరింటెండెంట్ గారు ఈ 5 వ ఉత్తరువు ఇండియన్ పీనల్ సెక్షన్ 30 (2) కు కింద జారీచేశారు.

మదరాసు రేడియో

డిసెంబరు 12 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; సా॥ 5-30 ఆర్. రాజగోపాలదాసు (వాగ్గేయకారుడు) మ॥ 1-0; రా॥ 8-0 జి. వి. నటరాజన్. మ॥ 2-10; సా॥ 6-0 టి. రాదు మోహన్. మ॥ 2-10; సా॥ 6-40 కె. యస్. కృష్ణమూర్తి (వీణ) సా॥ 7-30 జంత్ర సమ్మేళనం. రా॥ 9-55 నాగాభరణకొండ - (తెలుగు కార్యక్రమం)

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; సా॥ 7-30 తెలుగులోవార్తలు. సా॥ 8-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. సా॥ 7-45 సంగీతవాద్యములు - దాసరిమను - శ్రీ వి. వి. కొండరిచే తెలుగుప్రసంగం.

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 యం. పి. యం. పెండ్యాలపుర్ సా॥ 8-0; రా॥ 8-30 వి. సుందరమయ్య (పిటేలు) రా॥ 9-0 ఏ. రామకృష్ణయ్య. రా॥ 9-45 యూరోపియను సంగీతం.

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 10:

వేరుపెసర; (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు లోపా గిడ్డంగులు) కొత్తరకం పెషినపన్ను డిలా ఆఫరు రూ॥ 77-0-0 77-8 0 వేరుపెసరగూడె (ఇండియా కండ్ర రేగ్రు పౌడ గలది) 1-కి చెత్తు రకం స్టాండర్డ్ ఎక్సుపెల్లర్ (పేల్చుటాకులో నవా) రు. 185 0 0 పెంకాయ మూడె 3గ్రా పౌడుగం ఎక్సు 1-కి కొబ్బరి బొయిలా (పిలోనరకం) అమూదరు (మిల్ డిస్టిలరీ) ఎక్సు పెల్లరు వరకు [illegible] 500 పౌడు లుగలది 195-0-0 కొబ్బరి: కొప్పు రు 50-14-10. 9 4 [illegible] 1 గంటకు [illegible] (పిలోనరకం) 57 0-0 పెట్టా [illegible] 8 [illegible] 13 [illegible] 1-కి 1 6 0

నూలుధరలు

మధురమిల్సు:— 20 నెం. బాలిడిరంగు (10 పౌ) రూ॥ 11-5-0. 40 నెం. బాలిడి రంగు (5 పౌ) 17-10-0. 60 నెం. బాలిడి రంగు (5 పౌ) 18-12-0. 80 నెం. బాలిడి రంగు(5పౌ) 24-12-0. కోయంబత్తూరు మిల్సు: నెం. 20కి కంబోడియా (10 పౌ) 12-0-0 40 నెం. రామకేసు (10 పౌ) 17-10-0. 40 నెం. ఇనరకాలు (10పౌ) 17-10-0. 60 నెం. కొబారి పెద్దరకం (5పౌ) 18-1[illegible]-0. 60 నెం. [illegible] (5పౌ) 18 12-0. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 24-12-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ.) రూ. 32-4-0

రొమ్ములను క్రుంగదీయు

కైత్యమును పోగొట్టుకొనుడు

రొమ్ముపరిశేషములు మీ రొమ్మును క్రుంగదీయుచున్నవా? మీరు ఎప్పుడు ఎగయూపిరి విడుచుచు, తల పనులవట్లు దగ్గుచుంటిరా? అయితే క్రిమిసంహారక ఆస్త్రాణ నుళికలు, పెప్సును సేవించండి.

పెప్సు మీ నోటిలో కరిగి ఔషధగుణములను పుట్టించును. మీరు శ్వాస పీల్చుకొనినప్పుడు అది మీ ఊపిరితిత్తులలో చొచ్చుకొనిపోవును. సహజముగా పెప్సు మీ గొంతువద్దనుపడు కఫమును, భారమును, దగ్గును, పోగొట్టును.

పెప్సులోని విలువైన సారము ఉదరమునందు కలుపుకొని పెప్సులిల్లను గ్లాసుసీసాలలో ప్యాకింగుచేసి మైనములో సీలు చేయబడినవి. ప్రతి ప్యాకేజీలో ఒక విరదా సూచ్యిదున్నవి. వాడేవిరము ముఖ్యమైన భాషలలో ముద్రించిన కరపత్రములు వుంచబడును

ఏజంట్లు:—మెస్సర్సు దాదా అండ్ కో., వి. టి., మద్రాసు.

ఎల్లప్పుడు పెప్సునే సేవింపుడు.

PEPS

నిమోనివారకమైన ఆస్త్రాణ నుళికలు.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegram : "Santha" Trichinopoly

ఒరిజినల్

శాంతావజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు ట్రేడ్ మార్కు — రిజిస్టర్డు ట్రేడ్ మార్కు

నెం. 61229 — నెం. 61228

రాయల్ స్టార్ వజ్రములు

గ్యారంటీ పాను గెట్టిడిమ్మిలో తయారుచేయబడిన రాళ్లుపెట్టిన నగలు మావద్ద చిక్కును.

బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. వి. నరసిమ్మలు నాయుడు,

షరాఫు వ్యాపారం, పెద్దబజారు, తిరువినాపల్లి.

BE YOUNG, IN 7 DAYS

ఏడురోజులలో ఆశ్చర్యకరంగా నవయౌవనం ప్రాప్తిస్తుంది. అయితే యీ ఏడు రోజులలోను అతిజాగ్రత్తగా నిగ్రహంతో వుండకపోతే, మందులోని మహిమ వ్యర్థం అౌతుంది. మొదటిరోజునే మీకు అద్భుతఫలితం కనిపిస్తుంది. మీరు కాస్త్ర భద్రపరచుచుంటే, కొన్ని సంవత్సరాలవరకు యౌవనోత్సాహాలలో ఏ లోపమూ కలగదు. ఇవి రెండు మందులు. వీటికి "రిజువైనెక్" అని పేరు. మందు మొదటి మోతాదే అద్భుతంగా పనిచేసి, సంపూర్ణమైన మార్పుకలుగుచున్నదా అనిపిస్తుంది.

మొదటిరోజునుంచే, యీ ఔషధగుణం ఆశ్చర్యకరంగా కాంతినీయు. నిద్రని, స్వచ్ఛమైన రక్తం శరీరమంతటా ప్రవహించి, నూతనోత్సాహం, బలం కలుగుతవి. ఈ ఔషధం అరోగ్యవంతులుసేవిస్తే, చిరకాలం తియ్యాయౌవనం నిలుపుకొనుతారు

పూర్తిగోర్సుకు మందు వెల రు. 5. పోస్టేజి 11 అణాలు అవసరం.

మందు ఆత్మనిగ్రహం సంపూర్ణంగా పాటిస్తామని వాగ్దానం చేసినవారికే పంపబడుతుంది. వివరములకు,

AKSIRI DAWAKHANA. (A. M.)
Kalan Mahal P. B. 41. DELHI.

మూలవ్యాధి పీడితులు

మూలవ్యాధితో అనేకమంది బాధపడుచున్నారు. వారంతా మీరుగూడ కాలయాపన చేయకండు. "అలోబర్టు పైల్ గాన్" అనేమందు చాల మంచిది. లోపలికి తీసుకోవలెను. శ్రేష్ఠమయిన ఔషధమని అందరు కొనియాడినది. అవస్థగాని, యెక్కువతక్కువగాని వుండుగాక అని మీ వ్యాధిని పోగొట్టును. నీవయసులోనైనా యిటువంటి మూలవ్యాధినైనా, ఎంతో కఠినమైనదైనా, ఎంతకాలంనుంచి బాధపడుచున్నదైనా మూలవ్యాధిని యీమందు వెంటనే పోగొట్టును. ఇప్పుడే అమోఘమైన యీమందును వాడి శాశ్వతంగా యీ భయంకరవ్యాధినుండి విముక్తులుకండు. ఖరీదు రు. 10/- పోస్టేజి వేరు. ఇండియా అంతటను అమ్మబడును.

ఏజెంట్లు: అప్పా అండ్ కో., 286, చైనాబజారురోడ్, మదరాసు.

తమరు పరాకు చిత్తగిస్తున్నారు

..."విల్స్ సిగరెట్లు త్రాగకపోవడంవల్ల, మీరెట్లు కాల్చుటంలో మనకుణనులవా గలదనే ఇవి సంతృప్తికాలు నుండి అత్యంతప్రియంగా వున్నవి—"విల్సు" కాల్చుటమా వుండలేనంత మంచి సిగరెట్లు వారి తెలుసును.

10 సిగరెట్లు 4 అణాలు

మరిన్ని స్థానికముగా గాని రాష్ట్రీయముగా గాని పన్ను అమలుపున్నచోట అదనపుపన్ను.

WILLS's SCISSORS CIGARETTES

S/151

కావలెను

ఆంధ్రజిల్లాలలో మా కంపెనీ నిప్పు పెట్టెలను నిర్మించుటకు ప్రతినిధులకావలెను. వెంటనే ఇంగ్లీషులో వ్రాసికొనుడు. Sales Manager, Standard Match Industries Ltd., 3/8, Hundred Feet Road, Mysore City

బెంగాల్ నాగపూర్ రైల్వే.

క్రిస్టమసు కేలవుల ప్రయాణము

కన్సెషన్ టిక్కెట్లు యివ్వబడవు

బండ్లక్విసులు, స్థలము, యింకను పరిమితముగానే వున్నవి. కావున అవి కేలవుల ప్రయాణములకు హెచ్చింపబడజాలవు.

కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.

సిగరెట్లు యేజన్సీ

మా చౌకసిగరెట్లకు యేజంట్లు కావలెను. ఆకర్షణీయమయిన నిర్మాణము వరతులు. ప్యాకింగు పోస్టేజికి రు. 0-15-0 ముందుగా పంపినచో నాంపిల్సు పంపబడును.

FEDERAL CIGARETTE CO., LAHORE.

మదనకామేశ్వర లేహ్యం

ఇది రక్తవృద్ధినిచేయు విలువ గల వస్తువులచే తయారు చేయబడినది. నీరసము, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము మొదలగు వాటిని అణచింది. మంచిదలపును వీర్యపుష్టత్వమును కలిగించుటలో అద్భుతమయినది. అనేక వర్షపరీక్షలు గలవు. 2 రత్తీల ధాలము. 20 తులముల డబ్బి రు 2/- పోస్టేజి ప్రత్యేకము.

పి. వి. ఏ. అండ్ కంపెనీ,

ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

క్రొత్త సినిమా పద్ధతిలో

10 మొదలు 25 వారం వరకు లూనా టాకీస్

స్త్రీలు, పురుషులు యిక యేమాత్రము పన్నగా, బలహీనంగా, కుక్కిబరువుగా, యేకాకిగా వుండ నవసరంలేదు. హాలీవుడ్‌లో సినిమాతారలు రాత్రింబగళ్లు యెడతెగని పనులతో అలసిసొలసి వుంటారు. అందువల్ల వారు మామూలు ఆరోగ్యం తూకం నిలబెట్టుకొనవలానికి, వారికి మంచి వైద్య సహాయం ముఖ్యావసరం. ఈ అవసరం క్రొత్త టానిక్ కనిపెట్టడంగా పరిణమించింది. దీనివల్ల ప్రపంచంలోని స్త్రీ పురుషులకు యిప్పుడు ఆరోగ్యం, గట్టిమాంసం, పుష్టివనుయిన దృఢశరీరములు యేర్పడుతున్నవి. కాలిఫోర్నియాలో ఒక డాక్టరు, సినిమాతారలకు సిఫార్సు యిచ్చడంలో, హెచ్చుగా కేంద్రీకరించిన 9 సత్తువలను ఒక ఒక్కరూపంలో యిమిడ్చగలిగాడు. దీనికి దేనికీ లేదు. పనిచేయుటకు యింపుగా వుంటుంది. ఈ సత్తువలు మేధస్సుగనమే బ్యుగా యిచ్చును. ఇది మంచి రక్తమును పుట్టించును. నరములకు బలం మెరుగునును. శరీరమునకు ధాతుపుష్టి, జీవశక్తి, ఉత్తేజము కొనగును. బ్యురాయిడ్సు గట్టిమాంసమును నిర్మించుటే కాక స్త్రీపురుషులను చాల యేండ్లు పనిచుదనముగా చేయును. బ్యురాయిడ్సు ఇప్పుడు యిండియాలో కమిస్టులచే దిగుమతిచేయబడి, జయప్రదముగా వాడబడుచున్నది. మీకు వుండవలసిన బలము, బరువు తప్పక కలిగించునన్న గ్యారంటీతో యిది అమ్మబడును. ఈ టానిక్ పనిచేయనిచోటల కాళీచేసి వాడుచుచేసినచో ఖరీదు తిరిగి యివ్వబడును. నేడే మీ కెమిస్టువద్ద బ్యురాయిడ్సు ఆడిగి తీసికొనుడు. గ్యారంటీ మీకు రక్షణగా వుండును.

Buroids బరువు హెచ్చుటకు బ్యురాయిడ్సు

ఆటోమాటిక్ పిస్టల్ (ఆత్మరక్షణకు)



ఒకసారి అరగుండ్లను ప్రేల్చును కొంగలు, క్రూరమృగముల బారి నుండి తప్పించుకొనవచ్చును. లైసెన్సు అవసరంలేదు. గుండ్లతో బరీదు రు 8 లు. మందిరకము రు 12/- పోస్టేజి ప్యాకింగు రు. 1/4/-. ప్రతి ఆర్డరుతోను ఒక బొమ్మ చేతి గడియారం ఉచితం. తాబేలు యింగ్లీషులో వ్రాయుడు.

CALCUTTA WATCH CO (Sec 396A) Post Box No. 12203. Calcutta.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Chambu Chetty Street, G. T. Madras.

పట్టణ వార్తలు

ఓటరుల ఆక్షేపణలు

మదరాసు మహాజనసభా కార్యదర్శి వి. కృష్ణాచారిగారు, మదరాసు రాష్ట్ర శాసనసభ ఓటరుల జాబితాలు తమ కార్యాలయమున ఉదయం 9-11 గంటలకు సాయంకాలం 4-7 గంటలకు మ్యాచూడవచ్చుననియు, ప్రతివారు తమ పేర్లు సరిగనున్నవో లేదో చూచుకొని, పేర్లు చేర్పబడనివారు 5 వ ఫారము ప్రకారం క్లెయిములు 19 వ తేదీలోగా దాఖలు చేయుమనియు హెచ్చరించుచున్నారు.

చెన్నపట్నం జిల్లా ఆంధ్రమహాసభ

చెన్నపట్నంజిల్లా ఆంధ్ర మహాసభకు కర్లపాటి అప్పారావుగారు అధ్యక్షులుగా బింజమూరి రంగాచార్యుల, గిడుగు వెంకట సీతాపతి, రాజా మురళీ కృష్ణరావుగార్లు ఉపాధ్యక్షులుగా, తట్టా వెంకట రాఘవాచార్యులుగారు ప్రధాన కార్యదర్శిగా, కొత్తపల్లి శ్రీరామమూర్తి, యుర మాతి అంకయ్యగారు సహాయ కార్యదర్శులుగా, పండితారాధ్యుల నాగేశ్వరరావు, నార్ల వెంకటేశ్వరరావుగార్లు మున్నగు 8 మంది సభ్యులుగా కార్యవర్గం ఎన్నుకోబడింది. గుంటూరులో జరగబోయే ఆంధ్ర మహాసభలో మద్రాసుకు సంబంధించిన తీర్మానాన్ని తయారుచేయడానికి బింజమూరి రంగాచార్యులుగారు మున్నగువారు గల ఉపసంఘాన్ని నియమించారు.

బళ్లారిలో ముస్లిము హైస్కూలు

మదరాసు, డిశంబరు 8: అబ్దుల్ రవూఫ్‌గారు, బళ్లారి మునిసిపలు అధ్యక్షులు నేడు అధ్యయిజగు ఆస్టిన్‌గారిని దర్శించి, బళ్లారిలో ప్రభుత్వంవారొక ముస్లిము హైస్కూలు స్థాపించాలనకోరికి. ఆస్టిన్‌గారందు కంగీకరించి త్వరగ చర్య తీసుకుందుమని చెప్పినట్లు తెలియుచున్నది.

హిం. ద. బోర్డు కమిషనరు

శ్రీ బి. వి. కృష్ణరావుగారు, హిందూ ధర్మాదాయముల బోర్డు కమిషనరు 14 వ తేదీ మదరాసు విడచి, బెజవాడ 18-17 ఆకిరిపల్లి 18 గుల్లపల్లి 19, భీమవరం, కాళ్ల 20, 21 పెనుగుంట మారు లేరు, పోడూరు 22, 23 నిడదవోలు 25, సంచారంచేసి 27 న మదరాసు వచ్చును.

సోడాగుండు దొంగతనం

యూనివర్శిటీ 6 వ తేదీ రాత్రి మని అనే టాక్సీ డ్రైవరు పట్టి శ్రీకాపోల్జగలు మోపంసిగా 175 రూపాయలు ఫిర్యాదు చేసెను. టాక్సీమోటారు నిలచియుండగ, కొందరు సోడాగుండువచ్చి అగ్గిపెట్ట అడిగి వానిచుట్టు మారిరి. తరువాత అతని జేబులలోని రూ 175 (రెండురోజుల టాక్సీ రాబడి) తీసుకొని, బండిలోనుండి అతన్ని తీసివేసి, మోటారు నడిపించుకపోయి, జంక్షనాలవద్ద విడచిరి. వారెవరో యిప్పటికి దొరకలేదు.

సినిమాహాళ్లు తణికీ

ఈదినమున తరగతి ఉద్యోగులకు సినిమా హాళ్లు సరిగయున్నది లేనిదిచూచుటకు ఎప్పుడైనా పరేలోనికిపోయి తణికీ చేయు అధికారముండునని ప్రభుత్వం వారు అధికార మిచ్చిరి:—

రిజెన్యూ శాఖలో డిప్టీతాశీల్దారులు, పై తరగతివారు.

కమ్మర్షియల్ టాక్సు శాఖలో అసిస్టెంటు కమీషనరులు వారిపైవారు.

పోలీసు శాఖలో సబ్‌ఇన్‌స్పెక్టరులు. ఆపైవారు మునిసిపలు కమిషనర్లు.

* *

నయీ హిందూస్తానీ తరగతులు 5 తంబురెట్టెకీర్తనలు సోమ, బుధ, శుక్రవారములందు సాయంకాలమందు 5-30 నుండి 6-30 గం వరకు జరుగును. 8 వ ఫారం వరకు చదివినవారు చేర్చుకొనబడుదురు.

25 మైళ్లలోగా నుండు స్టేషనులకు రైల్వే గూడ్సులో సామానులు రవాణా చేయువారకు నియమమును యం. యస్. యం. రైల్వే వారు డిశంబరు 15 నుండి తొలగించిరి.

కూలీ శవ మగుపడెను

పృథ్వీ ఇంసురెన్సు భవనం పడిపోయి యిటుకల కుప్పలో త్రవ్వుచుండిన పనివారు, శవమునుపట్టి గుర్తించి, త్రవ్వగా యింకోశవము అగుపడెను. అది అనుపడి నటువంటి శ్రీనివాస నాయకు అను కూలి వానిదని గుర్తించిరి. తలకుమాగా, ఓదేశ దీపురు యింకోచేత తాపీగలవు. చుబుకగాలులపై గోపడి దాని అడుగున చిక్కి చనిపోయెను.

వస్త్రాల సప్లయి

చన్నరాష్ట్రానికి వస్త్రాలసప్లయి దీపావళి పండుగలకు తగినంత రాలేదు. క్రిష్టమసు, పొంగలు పండుగలకు విశేషంగా తెప్పించుటకు ప్రయత్నించుచున్నారు. అక్టోబరుకోటా యిపుడు చేరి పంపకమయినది. నవంబరుకోటా 10209 బేల్సు తెప్పించదలచిరి.

నీగ్రోపై హత్యనేరం

హైకోర్టు కొట్టివేసింది

కలకత్తా, డిసెంబరు 8: ఒక తెల్ల అమెరికనును హత్యచేసెనని, మరియొకని గాయపరిచెనని 27 ఏండ్ల నీగ్రో యు లైల్ జెన్కెంసు పై నేర మారోపించిరి. ఈ ఆరోపణను కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి హాంకిన్సుగారు విచారించి ముద్దాయిని విడుదల చేసెను. 7 గురు భారతీయులు, ఇద్దరు ఐరోపీయులతో గూడిన స్పెషలు జూరీ ఏకగ్రీవముగా ముద్దాయి నిర్దోషియని అభిప్రాయ మెసంగిరి.

ప్రాసెక్యూషను వాదము: అమెరికను నావికుల క్లబ్బులో నవంబరు 10 తేదిన ముద్దాయికిని ఒక తెల్ల నావికునికిని కలహము వచ్చెను. పోరాడి కలహము తీర్చుకొన వారు నిశ్చయించుకొని క్లబ్బు నెలు పలికి వచ్చిరి. ద్వంద్వ యుద్ధములో ముద్దాయి అమెరికను నావికుని క్రిందపడద్రోసెను. అంతట అతడు క్లబ్బులోనికి పోయి తనకత్తి తీసుకొనివచ్చి మొదలుపెట్టెను. ఒక అమెరికను ఆతని కత్తి లాగుకొనబోగా ఆతడు ఒక తెల్ల అమెరికనును పొడిచెను. మరియొకని గాయపరచెను.

ముద్దాయి వాదము

తాను నేరస్థుడు కాదని వాదించుచు ముద్దాయి ఈ క్రిందివిధముగా జాబు మొసంగెను: నవంబరు 10 తేదీన నేను క్లబ్బుకు వెళ్లితిని. ఆనాడు నేనుతప్ప నీగ్రోజాతి వారెవ్వరుక్లబ్బులో లేరు. నా ప్రక్కన కూర్చున్న తెల్లవాడు "బంగారు పరిగంచుబోపే ధరించిన ఆనీగ్రోను చూడుడు" అని ఈడ్చెను. నేను గమనింపలేదు. మరల అతడు అవిధముగానే అనెను. అంతట నేను ఆతనిబల్లదగ్గరకు వెళ్లి "నన్ను నీగ్రో అనుచున్నావా?" అని అంటిని. "నేనని అతడనెను. "బయటికి రా, నీగ్రో తడాఖా చూపించెదను" అని అనేంటిని. అంతట మేమిరువురము బయటికి నడచితిమి. మాకెంట చాలమంది వచ్చిరి. హోటల్లటలో నేను ఆతని పడద్రోసితిని. తరువాత ఒకమిత్రుని ఆహ్వానముపై నేను నావకుమరలితిని. అచట ఏమి జరిగెనో నాకు జ్ఞాపకము లేదు. నన్ను కత్తితో తలమీద పొడిచిరి. నేను స్మృతిలేకుండా పడిపోతిని. నేను నీగ్రోను, నల్లవాడను. నేను క్లబ్బులోనికి వెళ్లితిని నన్ను యదుయాతన పెట్టిరి. (అ. ప్రె.)

కాంగ్రెసు వాదుల దిన చర్య

పరిశీలించు అధికారము నొసంగు సవరణ

లక్నో, డిసెంబరు 8: కాంగ్రెసు సభాంగసిద్ధీకరణమునకు ఒక సవరణ ప్రతిపాదింప సం॥ రా॥ కాంగ్రెసు సంఘ కార్యదర్శి కేశవదేవ్ మాలవ్యాగారు సంకల్పించుచున్నారు. ఈ సవరణ ఆమోదింపబడిన యెడల కాంగ్రెసు మహానాయకులు మొదలుకొని కాంగ్రెసు వాలంటీర్ల వరకు అందరు డైరీలుంచుకొని వానిలో కాంగ్రెసు పూర్ణస్వాతంత్ర్యమునకు సంబంధించిన దైనందిన కార్యకలాపము లన్నిటిని వ్రాయవలసి యుండును. కాంగ్రెసు వాదులదైనందిన కార్యక్రమము పరిశీలించుటకును, వారు తమ డైరీలను యేరోజుకారోజు పూర్తిచేయునట్లు చూచుటకును ఈ సవరణ సం॥ రా॥ కాంగ్రెసు కమిటీకి అధికార మొసంగుచున్నది. రేపు అలహాబాదులో సమావేశమగుచున్న సం॥ రా॥ కాం. కమిటీ ఉపసంఘము ఈ సవరణనుగూర్చి చర్చించును. (అ. ప్రె.)

ఆజాద్ హింద్ సేవకదళాలు

అహమ్మదాబాద్, డిసెంబరు 7: ఈ నగర కాంగ్రెసు సంఘంవారు యేర్పరచినట్టి ఆజాద్ హింద్ సేవకులకు డిసెంబరు 9 వ తేదీ తుయ్యడమగును. ఈ ఆ. హిం. సేవకులు 200 మంది సుభాస్ పటేలు బ్రిగేడుదళము, ఝాన్సీ దళము అని మూడు దళాలుగా యేర్పాటైయున్నారు. వీరందరూ 9 వ తేదీన తమ పెట్టుటికో ప్రతిజ్ఞా వ్రతంమీద దస్కతు చేయవలెను. దేశమంతటినుండి స్త్రీ పురుషులు యీ కట్టలో జేర్చుకొనుటకు కోరినట్లునూ ప్రస్తుతం ఈనగరంవారినే చేర్చుకొనేట్లునూ నగర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు తెలిపెను.

ఆంధ్రమహిళాసంఘానికి విరాళం

విజయనగరం మహారాణి విద్యావతి దేవిగారు ఆంధ్రమహిళా సంఘమునకు అయిదు వేల రూపాయిల విరాళం ఇచ్చిరి.

జె. పి. కుమరప్పగారు

అ. భా. గ్రామపరిశ్రమలసంఘ కార్యదర్శి జె. సి. కుమరప్పగారు శనివారం రాత్రి మదరాసు వచ్చిరి. తిరుచెంగోడులో జేకుంద్యా శిక్షణాలయమునకు పోవు వారం పోవుచున్నారు.

కడపలో హిందూ ఉత్సవాలపై నిషేధం

మొహరం సందర్భాన 144 వ సెక్షన్ అమలు

కడప, డిసెంబరు 8: మొహరంపండుగ సందర్భంలో కడప స్టేషనరీ సబ్ డివిజనల్ మేజస్ట్రేటుగారు క్రిమినల్ ప్రొసీజరుకోడు 144-వ సెక్షనుకింద కడప పట్టణంలోనూ, దేవుని కడపగ్రామంలోనూ వున్న హిందువులు, దేవాలయాల పాలకవర్గాలు ఈనెల 6-వ తేదీ మొదలు 18-వ తేదీవరకూ ఏలాటి ఉత్సవములు, ఊరేగింపులు జరపరాదని నిషేధిస్తూ ఉత్తర్వులుజారీచేశారు. చర్చి భవనాలలో క్రిస్టియనులుకూడా నియమిత వేళలలోతప్ప మిగతా సమయాలలో గంటలు కొట్టకూడదని ఉత్తర్వు చేశారు.

జమ్మలమడుగు సబ్ డివిజనల్ మేజస్ట్రేటుగారు మొహరంపండుగ జరిగినన్ని రోజులూ ప్రొసీడ్యూరు పట్టణంలోని పబ్లిక్ రస్తాలలో ఎవ్వరూ ఆయుధాలు ధరించి నడువరాదనీ, రస్తాలలో ఎక్కడా ఐదుగురుకన్న ఎక్కువమంది చేరరాదనీ, దేవాలయాలలోనూ, హిందూ గృహాలలోనూ చేతిగంటలుమాత్రమే ఉపయోగించ వచ్చుననీ ఉత్తర్వుచేశారు. డిసెంబరు 7, 12-వ తేదీలలో కన్యకా పరమేశ్వరీ ఉత్సవ సందర్భంలో నియమిత వీధులలో, నియమిత కాలాలలోమాత్రమే వాద్యాలతో ఊరేగింపు చేసుకోవచ్చునని ఆజ్ఞాపించారు. రేడియోలను, సినిమాలను సైతం ఉపయోగించరాదని ఈ ఉత్తర్వులో వున్నది. (ఆ. వి.)

"వ్యర్థప్రలాపాలతో ప్రయోజనంలేదు"

బ్రిటిషు ప్రకటనపై శ్రీ వెంకట్రావుగారి ఖండన

"భారత కార్యదర్శి పార్లమెంటులో చేసిన ప్రకటన చదివాను. భారతదేశ స్వాతంత్ర్యసమస్యా పరిష్కారము వారు పంపదలచియున్న సౌహార్ద రాయబారములను గాని, సైమను కమిషనువంటి కమిషనుల పంపుటవల్ల గాని సాధింప వీలు కాదనే సంగతి వారింకనూ గుర్తించక పోవుట చాలా విచారకరము. లారెన్సు గూడా ఎమెరీగారివలనే చర్చిలుయొక్క స్థిర నిర్ణయముతో ప్రకటించాడు ఇంతకంటే ఛర్చిలు భాషనే వాడిన సమంజసంగా ఉండేది." అని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు పెథిక్ లారెన్స ప్రకటనపై ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పారు.

శ్రీ వెంకట్రావుగారు ఇంకా ఇట్లా చెప్పారు:-1942 ఆగస్టు ఉద్యమ సందర్భంలో చర్చిలు అంతవరకెన్నడునూ భారతదేశంలో లేని శ్వేతసైన్యము ఇండియాలో ఉన్నదని, అది ఉపయోగిస్తామని బెదిరించారు. లారెన్సు 'లా అండ్ ఆర్డర్' విషయమై ప్రసంగిస్తూ, బ్రహ్మాండం చేసే ఉద్యమాన్ని అణచివేస్తామని నక్కాణించారు. కాంగ్రెసు దౌర్జన్యమును ప్రయోగించుటకు ఎంతమాత్రము అంగీకరించదన్న సంగతి వారికి తెలిసిన సంగతే. కాని, దౌర్జన్య రహితమైన సత్యాగ్రహము గూడా అత్యంతశక్తిమైన ప్రత్యక్షశక్తి అని గాంధీగారు చాలాసార్లు చెప్పారు. లారెన్సు నిందారోపణలో గాంధీగారి ప్రత్యక్ష శక్తిని అణచు ఊహగూడా ఉన్నదా అని అనుమానించవలసివస్తోంది. సత్వరసంపూర్ణ స్వాతంత్ర్య సంపాదన సందర్భంలో ఎట్టి త్యాగాలకైనా తెక్కచేయక తమ స్వర్గస్వాన్ని కాంగ్రెసు స్వాతంత్ర్య పోరాటపై ఒడ్డతలచుసుంది. దౌర్జన్య రహితమగు ఈ మహాశక్తిని బ్రిటిషు ప్రభుత్వము ఆటంబాంబుతోగూడా ఎదుర్కొనజాలదు. ఈ సంగతిని వారు ఎంత త్వరలో గుర్తించిన అంతమంచిది.

కావున సౌహార్దసంఘాలుమాని భారతదేశగమ్యాన్ని సత్వర స్వాతంత్ర్యంగా ప్రకటించి, పరిణామములచే ఎన్నుకొనబడిన రాజ్యాంగ నిర్మాణసభ నేర్పరచి, ఆపరిమత్తుతో రాజీచేసుకొనుటకు పూర్ణాధికారయుతులగు రాయబారుల పంపులయేర్పాటు కృషి. అ తవరకూ ఈమాటలన్నీ వ్యర్థ ప్రలాపములే."

డా॥ పి. వరదరాజులు నాయుడు

తిరిగి కాంగ్రెసులో చేరే నిర్ణయము

సేలం, డిసెంబరు 9: భారతీయులలో ప్రతివారు తమమార్టీ భేదాలను, మతభేదాలను మరచి స్వాతంత్ర్య పోరాటమున కాంగ్రెసుకు అండగా నిలువవలసిన తరుణమిదియని డా॥ పి. వరదరాజులు నాయుడుగారు యీవారాళ సాయంత్రం సేలంలో ఒక బహిరంగ సభయందు ఉపన్యసిస్తూ కాంగ్రెస్‌లో చేరవుద్దేశించియున్నట్లు ప్రకటించారు. (అ. ప్రె.)

తియ్యని మామిడి పండ్లు

మామిడి చెట్టున ఆకులతో వట్టముగా కప్పబడి మామిడిపండు వ్రేలాడుతూవుంటుంది. అది రుచికి యెంతో తియ్యగాను మాడ అందంగాను వుంటూ హిందూదేశంలో దాదాపు ప్రతివారికి ప్రీతికరంగా వుంటుంది.

మామిడిపండ్లు మంచి ఆహారము. ఆరోగ్యదాయకము. పండించేవాళ్లకు యెంతో ఆదాయం. నీటివసతి కల యే వుష్ణ వాతావరణంలోనైనా లోతుగా వున్న నేలలో వాటిని పెంచడం సులభం. చక్కగా పెరిగిన మామిడిచెట్టులో సంవత్సరంలో షుమారు 1000 మొదలు 1500 వరకు కాయలు కాస్తుంది. ఒక యెకరంలో 50 చెట్లకంటె యెక్కువ పెంచగూడదు. ఎక్కువగా పెంచిన పండ్లనాణ్యం చెడుతుంది. మామిడిపండ్లను మేనెల నుండి జులైవరకు కోయవచ్చును.

హిందూదేశంలో మామిడిపండ్ల కాపు ప్రధానమైనది. చిల్లరవర్తకులకు చేర్చే సప్లయిలు యావత్తు సిద్ధంగా తప్పక అమ్ముడుపోతవి. మామిడితోటలకు మార్కెటులకు మధ్య చక్కని మంచి రోడ్లను నిర్మించేటట్లయితే, యింకను హెచ్చుగా మామిడితోటలు వృద్ధియగును.

ఎక్కువరోడ్లు చేయుటకు మేలైన పైరువంటలు పండించుటకు అర్హతపెంచారే ప్రకటించిన వడినది

మంచి రోడ్లు దేశాభ్యుదయమునకు మార్గములు.

పడిశంతో తుమ్మర్లు వేకపోతే తుమ్ములు ఎక్కువవుతయ్యి



మీ విరోధులను గుర్తించండి జలుబు విషపడిశము

పడిశంతో తుమ్ముతూ దాన్ని అశ్రద్ధచెయ్యొద్దు. ఆకాస్తబుబు చాలా ప్రమాదం కలిగించవచ్చు. మీ శరీరశక్తి జీర్ణించినప్పుడు మీకు ఇన్‌ఫ్లుఎంజా, న్యుమోనియా, బ్రాంకైటిస్, సినసిటిస్, టాన్సిలిటిస్ మొదలైన వ్యాధులు సులభంగా కలుగుతయ్యి.

ఈ ఆరోగ్యవిధుల్ని ఆచరణలోపెట్టండి.

మీకు జలుబు కలిగినప్పుడు డైటికోక పడుకోండి. చలిగాలి తగలనియ్యొద్దు, పాదాల్ని వేడినీళ్లలో వుంచటం లేక వేడినీళ్ల స్నానం సహాయపడుతుంది. పడుకో పోయేటప్పుడు వేడి రెమెడీ పుచ్చుకొనండి.

మీరు తప్పనిసరిగా పనిచెయ్యాలిసివుంటే వేడినీళ్లగింజే మంచిదుస్తులు ధరించి, దగ్గేటప్పుడూ, తుమ్మేటప్పుడూ రుమాలు దగ్గిర వుంచుకొనండి. పాలు, పండ్లరసం, మామూలుమంచినీళ్లు విశేషంగా పుచ్చుకొనండి. అవసరమైతే విరోచనాల మందు పుచ్చుకొనండి.

గొంతులో మంటగా వుంటే వేడినీళ్లలో కొద్దిగా వుప్పు లేక సోడా వుప్పు వేసి తరచుగా పుక్కిలించండి.

మీ జలుబు జ్వరంలోకి, చలి, నొప్పులలోకి దిగితే మీ డాక్టరును తక్షణం పిలవండి—లేకపోతే బ్రాంకైటిస్ చెడి చివరకు న్యుమోనియా లోకి దిగవచ్చును.

ఎప్పటికప్పుడు మోడ్రాక్టరును చూడండి

అవసరం వుందనుకున్నా లేకపోయినా ఎప్పటికప్పుడు మీ ఆరోగ్యాన్ని పరీక్షించుకోటానికి మీ డాక్టరు దగ్గిరికి వెళ్లండి. వ్యాధులను కలిగించి, ప్రమాదం కలిగించే పరిస్థితులను సమయంలో గుర్తించేఅవకాశం ఆయనకియ్యండి. ఈ విధంగానే మీ ఆరోగ్యాన్ని కాపాడుకుని సుఖంగా వుండటానికి వీలున్నది.

దేశీయ ఆరోగ్యం వాంఛించుతూ

అలంబిక్ కెమికల్ వర్క్సు కంపెని లిమిటెడ్ బరోడా, వారు చేసిన ప్రకటన.

ADRATS—AL 343. Telugu.

మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

అలెంబిక్ డిస్ట్రిబ్యూటింగ్సు యేజన్సీ (మద్రాసు), 154, వైనియప్పనాయక్ వీధి, పి. టి. మద్రాసు.